జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 15 సంచిక 257 విశాఖపట్నం బుధవారం 17 మే 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## లబ్ధిదారుల ఖాతాల్లో...

# మత్స్యకార భరోసా నిధులు



నిజాంపట్నం : ప్రతిపక్ష నేత చంద్రబాబు పొత్తులు, ఎత్తులు, కుయుక్తులనే నమ్మకున్నారని, ఆయనకు ఒంటరిగా 175 స్థానాల్లో పోటీ చేసే దమ్ము లేదని ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బాపట్ల జిల్లా నిజాంపట్నం వేదికగా అయిదో విడత వైయస్ఆర్ మత్స్యకార భరోసా నిధులను సీఎం వైయస్ జగన్ విడుదల చేశారు. కంప్యూటర్‌లో బటన్ నొక్కి 1,23,519 మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో రూ.231 కోట్లు జమ చేశారు. నర్సీపట్నం బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రసంగించారు. చంద్రబాబు అధికారంలో ఉంటే అమరావతి.. అధికారంపోతే జుబ్లీహిల్స్‌లో ఉంటారన్నారు. ఏపీలో దోచుకుని హైదరాబాద్‌లో ఉండటం వీరి పని అని విమర్శించారు.ఏపీలోనే నా శాశ్వత నివాసం ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తాడేపల్లిలో ఇళ్లు కట్టుకొని ఉంటున్నానని గుర్తు చేశారు. ప్రధానులు, రాష్ట్రపతులను చేశానన్న పెద్ద మనిషి.. ఒంటరిగా బరిలోకి దిగే దమ్ముందా? అని సవాలు విసిరారు. 175 స్థానాల్లో పోటీ చేసే సత్తా చంద్రబాబుకు లేదు. ఆయనకు మైదానాల్లో సభలు పెట్టే ధైర్య కూడా లేదన్నారు. చంద్రబాబు, ఆయన పార్టీ వెంటిలేటర్‌పై ఉందని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్ల ప్రజలకు మంచి చేయగలరా అని ప్రశ్నించారు. గతంలో పాలన చేసిన వారు, ఆ పాలకులకు మద్దతు ఇస్తున్న వారు పేదవారికి మంచి జరుగుతుంటే తట్టుకోలేకపోతున్నారు. అందుకే ఇంతగా మీ మంచి కోసం మీ బిడ్డ ప్రభుత్వానికి కేవలం తేడా గమనించమని కోరుతున్నానన్నారు. ప్రతిక్షణం నా వాళ్లు బాగుండాలి. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు బాగుండాలని తపించే మీ బిడ్డ ప్రభుత్వం ఎప్పుడు ప్రతిక్షణం ఆలోచన చేస్తున్నానని జగన్ తెలిపారు.. ఒక దత్తపుత్రుడు, ఒక దత్త తండ్రి ..వీరి పార్టీలు, వీరి సిద్ధాంతం ఒక్కటే మన రాష్ట్రంలో దోచుకోవడం, దోచుకున్నది పంచుకొని హైదరాబాద్‌లో నివాసం ఉండటం. ఇది వీరిద్దరు చేసే పని అంటూ చంద్రబాబు, పవన్ లపై విమర్శలు చేశారు..కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే పేదవాళ్లు చంద్రబాబుకు గుర్తుకు వస్తారని, అలా గుర్తుకు వచ్చే ఆ పాలనకు, మీ బిడ్డ పాలనకు మధ్య తేడా గమనించమని సవినయంగా కోరారు జగన్ .. వారికి, నాకు మధ్య ప్రధానమైన తేడా ఏంటో తెలుసా? నేను చేసిన మంచిన నమ్ముకుంటా..నేను మిమ్మల్ని, దేవుడిని నమ్ముకున్నాను. అన్నారు. మరోవంకా ఏ మంచి చేయని చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు వీరిద్దరు నమ్ముకున్నది పొత్తులను, ఎత్తులను నమ్ముకున్నారు. జిత్తులను, కుయుక్తులను నమ్ముకున్నారు వీరిద్దరు అంటూ సెటైర్ లు వేశారు. 14 ఏళ్లు సీఎంగా ఉండి కూడా తన పేరు చెబితే ఒక్క స్కీమ్ కూడా చంద్రబాబుకు గుర్తుకు రాదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పేరు చెబితే మనందరికీ గుర్తుకు వచ్చేది ఒక్కటే..అది ఏంటో తెలుసా.. వెన్నుపోటు. మోసం , కుతంత్రాలు మాత్రమేనని అన్నారు. పేదలకు ఏ మంచి చేయని ఈ వ్యక్తికి ఎవరైనా ఎందుకు మద్దతిస్తారని మీ అందరి తరఫున అడుగుతున్నానని పేర్కొన్నారు. మరో వంక ఆయన దత్తపుత్రుడు కనిపిస్తాడని, రెండు సినిమాలకు మధ్య షూటింగ్‌లో విరామ సమయంలో పొలిటికల్ మీటింగ్ పెట్టేందుకు రాష్ట్రానికి వస్తాడని, ఆ పొలిటికల్ మీటింగ్ పెట్టేది కూడా బాబు కాల్‌షీట్ ప్రకారం, బాబు చెప్పే స్క్రిప్ట్ ప్రకారం ఈ ప్యాకేజీల స్టార్ వచ్చి రాళ్లు మీ బిడ్డపై వేసి పోతుంటాడని జగన్ పేర్కొన్నారు.

## ఉపాధి రంగం బలోపేతానికి కృషి చేశాం: ప్రధాని



న్యూఢిల్లీ : దేశంలో ఉపాధి రంగాన్ని బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేసిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్లలో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పథకమూ యువతకు ఉపాధి కల్పించేందుకు మార్గంగా నిలిచిందని అన్నారు. మంగళవారం వర్చువల్‌గా నిర్వహించిన "నేషనల్ రోజ్‌గార్ మేళా"లో కొత్తగా నియమితులైన 71,000 మందికి అపాయింట్ మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లలో దేశంలో ఉపాధి కల్పనను పెంపొందించడం కోసం దృష్టి కేంద్రీకరించామని అన్నారు. దీనిలో భాగంగా గ్రామాల్లో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన దిశగా కృషి చేశామని అన్నారు. ప్రభుత్వ నియామక ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు ఆన్‌లైన్ విధానంతో పారదర్శకతను తీసుకువచ్చామని అన్నారు. ఆన్‌లైన్ విధానంతో అవినీతికి, బంధుప్రీతికి తావులేకుండా గ్రూప్‌సి, డి నియామకాలు చేపట్టామని అన్నారు. ఇప్పటివరకు రూ. 34 లక్షల కోట్లను మూలధన వ్యయానికి వెచ్చించిందని చెప్పారు.దేశంలో స్టార్టప్ సంస్కృతిలో కొత్త మార్పును తీసుకువచ్చామని, తొమ్మిదేళ్ల క్రితం దేశంలో కేవలం 100 స్టార్టప్ కంపెనీలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య లక్షకు చేరిందని అన్నారు. స్టార్టప్‌లతో పాటు విదేశీ పెట్టుబడులతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. గ్రామీణ రోడ్డు వ్యవస్థ, విమానాశ్రయాలను విస్తరించామని చెప్పారు.

# అగ్నిగుండంగా తెలుగు రాష్ట్రాలు..

## 50డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు



అమరావతి: మే మాసంలో ఎండలు భగ్గుమంటున్నాయి. గత వారం క్రితం వరకు అప్పుడప్పుడు వర్షాలు కురిశాయి. అయితే తాజాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 7 గంటల నుంచే సూరీడు చుర్రుమంటున్నాడు. మధ్యాహ్నం సమయానికి ఉష్ణోగ్రతలు భగభగలాడిపోతున్నాయి. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు కాస్తాయని చెబుతుంటారు. కానీ ఈసారి రోహిణి కార్తె రాకముందే భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. ఏపీలోని రాజమండ్రి, గుంటూరు, ఏలూరులో ఇవాళ 49 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. విజయవాడలోనూ విపరీతమైన వేడిమి నెలకొంది. బెజవాడలో 48డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. చిలకలూరిపేటలో కూడా ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల వరకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఈ మధ్యాహ్నం 2 గంటల సమయానికి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. తెలంగాణలో సైతం వేసవి తీవ్రత అధికంగా ఉంది. అనేక ప్రాంతాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. కొత్తగూడెం, మిర్యాలగూలో 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పాల్వంచలో 46, ములుగు, నల్గొండలో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత చేరుకుంది. మండిపోతున్న ఎండల కారణంతో ప్రజలు బయటికి రావాలంటేనే హడలిపోతున్నారు.

## నితిన్ గడ్కరీని చంపేస్తాం..
## కేంద్రమంత్రికి మరోసారి బెదిరింపు కాల్



న్యూఢిల్లీ: కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. ఈ ఏడాది మొదట్లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఢిల్లీలోని నితిన్ గడ్కరీ నివాసానికి ఫోన్ చేసి ఆయనను చంపేస్తామని బెదించారు. ఇప్పుడు కూడా గడ్కరీ ఢిల్లీ నివాసానికే బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి నితిన్ గడ్కరీని చంపేస్తామని బెదిరించారు.దాంతో నితిన్ గడ్కరీ కార్యాలయ సిబ్బంది ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపు కాల్ చేసిన ఆగంతకులను గుర్తించేందుకు అన్ని కోణాల్లో ఎంక్వయిరీ చేస్తున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి చంపుతామని బెదిరించినట్లు తమ ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

## పశ్చిమ బెంగాల్‌లో భారీ పేలుడు..
## 9 మంది దుర్మరణం



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా మేదినిపూర్ జిల్లాలో మంగళవారం ఘోరం జరిగింది. ఎగ్రాలో అక్రమంగా నిర్వహిస్తున్న బాణాసంచా కర్మాగారంలో పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘటనపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఈ బాణాసంచా కర్మాగారం యజమానిని ఇటీవలే అరెస్టు చేశామని, కానీ బెయిల్‌పై బయటకు వచ్చాడని సీఎం తెలిపారు.

# ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి?: మోడీపై ఖర్గే ఫైర్



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ 2014 ఎన్నికల సమయంలో యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టినా... ఇచ్చిన హామీ మాత్రం అమలు కాలేదు. ఈ నేపథ్యంలో మోడీ 'రోజ్‌గార్ మేళా' కింద 71 వేల మంది యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లను మంగళవారం అందజేసినట్లు చెప్పడాన్ని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని ప్రధాని మోడీ చేసిన వాగ్ధానాలపై ఖర్గే మండిపడ్డారు. 'రోజ్‌గార్ మేళా' కింద యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఖర్గే ట్వీట్ చేశారు. '2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మోడీజీ.. ఈ 9 సంవత్సరాల్లో 18 కోట్ల మంది యువతరం కలలను చిన్నాభిన్నం చేశారు. ప్రభుత్వ శాఖలలో 30 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానీ ఈరోజు కార్యక్రమంలో మీరు 71 వేల రిక్రూట్‌మెంట్ లెటర్‌లను మాత్రమే పంపిణీ చేశారు. యువతకు మీరు ద్రోహం చేశారు. యువతకు మీరు చేసిన ద్రోహానికి కాంగ్రెస్ పార్టీ తగిన సమాధానం చెబుతుంది' అని ఖర్గే ట్వీట్ చేశారు. కాగా, 71 వేల రిక్రూట్‌మెంట్ లెటర్లపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రధానిపై విరుచుకుపడ్డారు. 'మునుపెన్నడూ లేని విధంగా పరిపాలనను ప్రధాని మోడీ నాశనం చేశారు. ఈ 'రోజ్‌గార్ మేళా' ద్వారా మోడీ పాలన నాశనానికి మరోస్థాయికి తీసుకెళ్లాడు. అతనే ఉద్యోగాలను సృష్టించినట్లుగా, ఈ ఉద్యోగాలు పొందుతున్న వారికి అతనే వ్యక్తిగతంగా జీతం చెల్లిస్తున్నట్లుగా, ఈ ఉద్యోగాలు పొందేవారు అతనికి మాత్రమే గౌరవంగా భావించాలి అన్నట్లుగా వుందని' జైరాం రమేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ఈ సందర్భంగా నోట్లరద్దు, జిఎస్‌టి, ఎంఎస్ఎంఇలను నిర్వీర్యం చేయడం, పిఎస్‌యులను హోల్‌సేల్‌గా ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లక్షలాది ఉద్యోగాలు నాశనం చేయడం వంటివన్నీ ప్రధాని మోడీ హయాంలోనే జరిగాయన్న నగసత్యం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోన్న యువతకు బాగా తెలుసని జైరామ్ రమేశ్ తీవ్రంగా విమర్శించారు. అలాగే 'తనను తాను స్వయం నిర్మిత వ్యక్తి అని ప్రధాని మోడీ చెప్పుకుంటున్నాడు. కానీ, తనను తయారుచేసిన వ్యక్తితో అతను నిమగ్నమై ఉన్నాడు' అని రమేష్ ఆరోపించారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

## ఫీవర్ సర్వే పకడ్బందిగా నిర్వహించాలి



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : ఫీవర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించి దోమ కాటు వల్ల కలిగే రోగాలపై అవగాహన పెంచాలని మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నగేష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశులు సిబ్బందిని సూచించారు.స్థానిక కృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు దోమ కాటు వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మొదలగు వ్యాధులపై అవగాహన కలిగించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇంటింటి కెళ్ళి జ్వరాలు ఉన్నవారికి అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి పూర్తిస్థాయిలో చికిత్స అందజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమలు పుట్టకుండా , కుట్టకుండా అవగాహన పెంచాలని , ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పనికిరాని తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరిచిప్పలు, మొదలగువాటిలో వర్షపు నీరు చేరి దోమలు ఉత్పత్తి జరుగుతాయని వాటిని వెంటనే తొలగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు ప్రకాష్ రావు, పద్మ హెల్త్ ప్రొవైడర్ అంజలి, ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గన్నారు

## జాతీయ డెంగ్యూ దినోత్సవం.. ఫ్రైడే డ్రై డే పాటిద్దాం




గోకవరం ప్రజా పాలన మే 16: మండల కేంద్రమైన గోకవరం గ్రామ పంచాయతీ నందు "జాతీయ డెంగ్యూ దినోత్సవం"సందర్భంగా డా.నిఖిత సమక్షంలో అవగాహన కార్యక్రమము. ర్యాలీ నిర్వహించారు. మండల వైయస్సార్సీపి నాయకులు సుంకర వీరబాబు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రీ సూరారెడ్డి, గ్రామ పంచాయతీ ఈ. ఓ.టంకాల శ్రీనివాస్, వరసాల ప్రసాద్ సభలో మాట్లాడుతూ దోమలు నివారించడానికి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమతెరలు వాడాలని తెలిపారు. కొత్తపల్లి సి.హెచ్. సి. వైద్యులు. రాయుడు ప్రసంగిస్తూ ప్రతీ ఒక్కరు డెంగీ బారినపడకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని. కుట్ట గూడదని,పరిసర ప్రాంతాలలో శుభ్రముగా ఉంచుకోవాలని. మురికి నీటి ఆవాసాలు లేకుండా నివారించాలని, ప్రతీ శుక్ర వారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కి ప్రజలు సహకరించాలని,దోమలు నివారిద్దాం, డ్రై డే పాటిద్దాం అని నినాదాలందించారు.అనంతరం అందరూ కలసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.పి.టి.సి.తోలేటి రమ్య శ్రీ ప్రసాద్,ఆసుపత్రి సిబ్బంది హెచ్.ఈ.శైలజ,సూపర్ వైజర్ లు అశోక్,లక్ష్మీ కాంతం,ఎమ్.ఎల్.హెచ్. పి.రమ్య, అనూష,మౌనిక,హెల్త్ ఆసిస్టెంట్స్ పవన్,రమణ,మున్ని,శ్రీదేవి అంబటి అబ్రహం,ఆశాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్కే సహకారంతో చిరు వ్యాపారులకు 5 టిఫిన్ బళ్ళు అందజేత...



మంగళగరి, ప్రజా పాలన ప్రతినిధి: కొచ్చర్ల కవిత, కాజా గ్రామంలో లక్ష్మి శెట్టి కిషోర్, బండి కృష్ణారెడ్డి చిన్న కాకాని గ్రామంలో ప్రత్తిపాటి అన్నమ్మ, జలసూత్రం పద్మ అనే వార్లకు ఈ రోజు సాయంత్రం 6.00 గంటలకు మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం వద్ద టిఫిన్ బండ్లను ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సహాయంతో అందజేయడం జరిగింది.అద్దె టిఫిన్ బండి మీద టిఫిన్ అమ్ముకోవటానికి రోజుకి సుమారు 50 రూపాయలు అద్దెతో టిఫిన్ బండి తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉందని తమకు టిఫిన్ బండి ఇప్పించాలని స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే ఆర్కే ని కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే చిరు వ్యాపారులకు తన సొంత నిధులతో టిఫిన్ బళ్ళు స్థానిక నాయకుల ద్వారా అందజేయడం జరిగింది.తమ సమస్యను చెప్పిన వెంటనే స్పందించి తమ వ్యాపార అభివృద్ధికి సహకరించి తమకు టిఫిన్ బండ్లు అందజేసినందుకు ఎమ్మెల్యే ఆర్కే గారికి మరియు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిరు వ్యాపారులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: చిప్పగిరి మండలం లోని జగనన్న కాలనీలో ఇంటి పట్టా పొందిన ప్రతి లబ్ధిదారుడూ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సుధాకర్ రాజు కోరారు.మంగళవారం నగరడోన, రామదుర్గం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు బాలన్న, సిసింద్రీ ఆధ్వర్యంలో అధికారులందరూ జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని తెలిపారు. బేస్ మట్టం వేయని లబ్ధిదారులు కూడా త్వరగా పూర్తి చేసుకునేటట్లు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు, సచివాలయ అధికారులకు సూచించారు. ఎపిఎం నాగార్జున, హౌసింగ్ ఎ ఇ భవ్య పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 72 రైల్వే స్టేషన్లకుగాను డెబ్బై-ఏడు 'వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ " అవుట్‌లెట్‌లు

**తెలంగాణ రాష్ట్రంలో, 26 రైల్వే స్టేషన్లు**
**' వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్' 29 అవుట్‌లెట్‌లతో ఏర్పాటు**




సమాజంలోని అట్టడుగు వర్గాలకు మార్కెట్‌ను అందించడం మరియు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడం ద్వారా స్థానిక/స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో రైల్వే మంత్రిత్వ శాఖ 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' పథకాన్ని ప్రవేశపెట్టింది. 2022-23 యూనియన్ బడ్జెట్‌లో ప్రకటించిన నాటి నుండి ఈ కాన్సెప్ట్ ఊపందుకొని .స్థానిక చేతివృత్తులకు విజయంగా నిరూపించబడింది..దక్షిణ మధ్య రైల్వేలో, 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' కాన్సెప్ట్‌ను మొదట ఆరు రైల్వే స్టేషన్లలో 30 రోజులకు గాను ప్రవేశపెట్టారు . చివరికి, అద్భుతమైన స్పందన లభించడంతో, పైలెట్ ప్రాజెక్ట్ కింద జోన్‌లోని డెబ్బై రైల్వే స్టేషన్‌లలో అవుట్‌లెట్‌లు విస్తరించాయి. ప్రస్తుతం, దక్షిణ మధ్య రైల్వే అంతటా ఉన్న 72 రైల్వే స్టేషన్‌లు , 4 రాష్ట్రాలలో అంటే దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు కర్ణాటకలలో స్థానిక ఉత్పత్తులకు అధిక ఆదరణ అందించే 'వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్' యొక్క 77 అవుట్‌లెట్‌లతో కవర్ చేయడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, వరంగల్, నిజామాబాద్, గద్వాల్ మొదలైన 26 రైల్వే స్టేషన్‌లు, వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ తో కూడిన 29 స్టాల్స్‌తో కవర్ చేసారు . తద్వారా స్థానిక కళాకారులకు జీవనోపాధి మరియు సంక్షేమానికి పెద్ద ఊపునిచ్చింది . కొన్ని ఉత్పత్తులలో స్థానిక నేతలు నేసిన నారాయణపేట, గద్వాల్ మరియు పోచంపల్లి సాంప్రదాయ చీరలు మరియు వస్త్రాలు ఉన్నాయిబీ మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తులుబీ టి ఎస్ సి ఓ చేనేత, భద్రాచలం వెదురు చేతిపనులుబీ ఆలయ దేవతా విగ్రహాలు అటవీ సేకరణలు, హ్యాండి క్రాఫ్ట్సబీ నిర్మల్ బొమ్మలు, స్థానిక వంటకాలు మొదలైనవి ఉన్నాయి.చేనేత చీరలు.. భారతదేశం యొక్క సాంప్రదాయ వస్త్ర కళ మరియు చీరల ఉత్పత్తి గ్రామీణ భారతదేశం యొక్క ఆర్థిక అభివృద్ధికి చాలా ముఖ్యమైనది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన చేనేత చీరలైన గద్వాల్ చేనేత చీరలు మరియు నారాయణపేట పట్టు చీరలు. తెలంగాణలోని జోగులాంబ గద్వాల్ జిల్లాలో చేతితో నేసిన చీర శైలి. చీరను అగ్గిపెట్టెలో ప్యాక్ చేసేంత తేలికగా నేత పేరొందినదిగా ఉంది. తెలంగాణలోని నారాయణపేట జిల్లా సున్నితమైన మరియు ప్రత్యేకమైన కాటన్ చేనేత మరియు పట్టు చీరలకు ప్రసిద్ధి చెందింది, ఇవి విస్తృతంగా ప్రాచుర్యం పొందాయి. స్థానిక నేత కార్మికులకు తగిన గుర్తింపు ఇవ్వడమే కాకుండా సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడే ఈ చీరల కోసం 6 అవుట్‌లెట్‌లు పైగా కేటాయించబడ్డాయి.ఇటీవల, దేశీయ మరియు ప్రపంచ డిమాండ్‌ను సృష్టించడానికి మరియు ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించడానికి మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల అమ్మకాలను రైల్వే ప్రోత్సహిస్తోంది. ఈ దిశలో, ఏడు రైల్వే స్టేషన్లు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులపై ఓ ఎస్ ఓ పై స్టాల్స్‌తో కవర్ చేశారు .ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ స్థానిక కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు . నామినేటెడ్ స్టేషన్ల పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రైల్వే స్టేషన్లు ఉపయుక్తంగా వుంటాయని ఆయన పేర్కొన్నారు.

**స్థానిక కళాకారుల యొక్క విజయగాథలు :**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చేనేత ఓ ఎస్ ఓ పి%ూ% అవుట్‌లెట్ పొందిన నారాయణపేటకు చెందిన స్వయం సహాయక బృందం మెస్సర్స్ ఆరుణ్య హ్యాండ్‌లూమ్స్ తమ విజయాలను ఇలా పంచుకున్నారు, "రోజుకు లక్షల మంది ప్రయాణికులు స్టేషన్‌కు వస్తున్నారు మరియు చాలా మంది రైలు ప్రయాణికులు మా స్టాల్‌ను సందర్శిస్తున్నారు. రోజుకు చేనేత వస్త్రాల విక్రయం సుమారు సాధారణ రోజుల్లో రోజుకు 3,500 మరియు పండుగ సీజన్లలో రూ. 5000/-వరకు ప్రయాణికులు కొనుగోలు చేస్తున్నారు . మా నేత కార్మికులకు చాలా సహాయకారిగా ఉన్న ఈ అవకాశం కల్పించినందుకు కోసం మేము నిజంగా కృతజ్ఞులం. నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ఓఎస్ఓపీ స్టాల్‌ను పొందిన చేనేత సహకార సంఘం నేత వి. ప్రవీణ్ తన అనుభవాన్ని పంచుకుంటూ, "ఇంతకుముందు, మేము పూర్తిగా రిటైల్ వ్యాపారంపై ఆధారపడి ఉన్నాము మరియు ఇంత భారీ మార్కెట్‌ను చూడలేదు ..కానీ ఇప్పుడు, చేనేత బట్టలు ప్రయాణికులలుకొనుగోలు చేయడం ద్వారా మరింత ప్రసిద్ధి చెందాయి. వెనుకబడిన నేత కార్మికులకు వ్యాపార అవకాశాన్ని అందించినందుకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## 'భారతదేశంలో ఇటువంటి యజ్ఞం ఎప్పుడు చేసి ఉండరు'




విజయవాడ: అందరి సహకారంతో లోక కళ్యాణం కోసం చేస్తున్న యజ్ఞం ఐదు రోజులపాటు యజ్ఞాన్ని సంపూర్ణంగా నిర్వహించామని, దీనికి వాతావరణం కూడా సహకరించిందని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. 500 మంది రిత్వికులు 4 ఆగమనాలతో 108 హోమగుండాలతో యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. రిత్వికులు యజ్ఞాన్ని వారి శక్తి మించి నిర్వహించారని, భారతదేశంలో ఇటువంటి యజ్ఞం ఎప్పుడు చేసి ఉండరని పేర్కొన్నారు. రేపు ఆఖరి రోజు మహాపూర్ణాహుతితో ఈ కార్యక్రమం పరిసమాప్తం అవుతుందన్నారు. మహ పూర్ణాహుతి కార్యక్రమానికి సీఎం జగన్ పాల్గొని యజ్ఞ ఫలాన్ని అందుకుంటారని తెలిపారు. యజ్ఞ ఫలాన్ని ప్రజలకు ధారబోస్తారని, రేపు ఉదయం 8.55 గంటలకు ముఖ్యమంత్రి ఇందిరాగాంధీ స్టేడియంకి చేరుకుంటారని తెలిపారు. అలాగే సీఎం జగన్ రేపు రాజ శ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా రేపు సీఎం జగన్‌కి పీఠాధిపతులు పట్టు వస్త్రాలను ఇచ్చి, వేద పండితుల చేత, వేద ఆశీర్వచనాలను అందిస్తారని వెల్లడించారు. "యజ్ఞదీక్ష తీసుకున్న నేను, నా భార్య కృష్ణ నదిలో స్నానం చేసి వేద పండితుల చేత వేద ఆశీర్వచనాన్ని రేపు అందుకుంటాము. రేపు ఉదయం నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాము. రిత్వికులందరికీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తాము. రేపు ఇంద్రకీలాద్రికి సీఎం జగన్ మోహన్ రెడ్డిని తీసుకువెళ్లి 180 కోట్ల రూపాయలు సంబంధించిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మాస్టర్ ప్లాన్‌ని చూపిస్తాం. సీఎం అనుమతితో, ఆయన సూచనల మేరకు అభివృద్ధి పనులను ప్రారంభిస్తాం" అని వ్యాఖ్యానించారు.

## గండ్లూరులో నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి: కమిషనర్ షమ్మి



సత్తెనపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి మండలంగండ్లూరు గ్రామంలో అందరికీ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన పక్కా గృహాలను పూర్తి చేయాలని సత్తనపల్లి మునిసిపల్ కమిషనర్ షమ్మి అన్నారు.సత్తెనపల్లి పట్టణంలోని లబ్ధిదారులకు గండ్లుర్ గ్రామంలో నిర్మాణమవుతున్న జగణ అన్న ఇళ్లను మంగళవారం నాడు ఆయన పరిశీలించారు.గండ్లురు గ్రామంలో 1055 జగన్ అన్న ఇళ్లకు గాను, ఇప్పటివరకు బేస్ లేవెల కింద 640 గృహాల నివాసగృహాలు కట్టుబడి అయ్యాయని,మిగతా 415 ఇళ్ళ నిర్మానాల బేస్ లెవెల్ పైన త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని,లబ్ధి దారులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా,ఇళ్ల నిర్మాణాలు త్వర తగతిన పూర్తి చేయించెల హౌసింగ్ అధికారులను, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలను ఆయన ఆదేశించారు.ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

## రియల్ 2 సెల్ఫీ సవాల్ ఛాలెంజ్:చింతలపూడి అశోక్




పిడుగురాళ్ల..మే16...ప్రజాపాలన.. ప్రతినిధి :మైనింగ్ పై మొదటి సెల్ఫీ సవాల్ విసిరిన చింతలపూడి అశోక్ మైనింగ్ పై స్పందించని ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులుఈ నెల 25 న రెండవ సెల్ఫీ ఛాలెంజ్ విడుదల చేశారురెండవ సెల్ఫీ ఛాలెంజ్ లో ఏమ్ సవాల్ విసరబోతున్నరో అని గురజాల నియోజక వర్గంలో వుట్కంటగా ఎదురు చూస్తున్న ప్రజలుప్రజా ప్రతనిధుల అవినీతిపై కొత్త సెల్ఫీ ఛాలెంజ్ లకు తెరతీసిన గురజాల నియోజక వర్గంసెల్ఫీ చాలెంజ్ 2కు నియోజకవర్గంలో ఎదుర్కొనే సమాధానం చెప్పే దమ్ము దైర్యం ఎవరైనా ఉంటే ఎదుర్కొవాలని డాక్టర్ అశోక్ సవాల్ విసిరారు.

## కేంద్రీయ విద్యాలయంలో నూరు శాతం ఉత్తీర్ణత కలెక్టరు డా.కృతికా శుక్లా అభినందనలు



కాకినాడ, ప్రజపాలన ప్రతినిధి : 2022-23 సిబిఎస్సి పదవ తరగతి పరీక్షలలో కాకినాడ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా హర్షం వ్యక్తం చేశారు. కలెక్టరేటులో కాకినాడ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బొంత శేఖర్, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరు ను కలిసి,ఈ సంవత్సరం సిబిఎస్సీ పదవ తరగతి పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఘనతను వివరించారు.ఈ సంవత్సరం పరీక్షకు హాజరైన మొత్తం 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలను సాధించారని, వీరిలో 32 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ బొంత శేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టరు, జిల్లా యంత్రాంగం నుండి తమ సంస్థకు అందించిన సహాయ సహకారాలు, ప్రోత్సహాలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఉత్తమ ఫలితాలు సాధించిన కాకినాడ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అభినందనలు తెలిపారు.

## వెటర్నరీ డాక్టర్ గోపీనాథ్ సేవలు మరవలేనివి



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి. ఏర్పేడు మండలం గ్రామం లోని వెటర్నరీ డాక్టర్ మంగళవారం ఉదయం 10 గంటలకు చనిపోయారు గోపీనాథ్ పలు గ్రామాల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించారు. అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరమని ప్రజలు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ అధికారులు తగిన సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కాట్రేనికోన మండలంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు



కాట్రేనికోన మే16 ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం జిల్లెల్లవారిపేటలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి ఉత్సవాలు ఈరోజు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్, జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు, కేశనకుర్రు ఎంపీటీసీ ముదునూరి విజయరామరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల రామకృష్ణ, కాట్రేనికోన తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు, పిన్నమరాజు రంగరాజు, జంగా శ్రీనివాసరావు, కడలి వెంకట సత్యనారాయణ, గిడ్డి సత్యనారాయణ, విత్తనాల బుజ్జి,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, చేకూరి వాసురాజు, కాట్రేనికోన మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదే యోగీశ్వరి, ఎస్ వి ఎస్ రవి వర్మ, దొంతికుర్రు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ,గోడి వెంకట్రావు, సానబోయిన శ్రీహరి,చింతా లోవరాజు,చెల్లి నడవపల్లి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫైనల్ కి చేరిన మహిళా కబడ్డీ పోటీలు...



బెల్లంకొండ, ప్రజాపాలన ప్రతినిధి: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ముఖ్యంగా మహిళలు తారతమ్యాలు మరిచి క్రీడల్లో ప్రతిభ కనపరచడం గర్వించదగ్గ విషయమని బెల్లంకొండ ఎస్ఐ అమీర్ అన్నారు. కొళ్లురు శ్రీ ఆంజనేయస్వామి వారి ఉత్సవాల సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు తుది అంకానికి చేరుకున్నాయి. మంగళవారం మహిళ కబడ్డీ ఫైనల్స్ లో ప్రసన్నాంజనేయ కొళ్లూరు టీమ్ విజయవాడ టీమ్ ల మధ్య ఫైనల్ మ్యాచ్ ను బెల్లంకొండ ఎస్సై అమీర్ అలయకమిటి ఛైర్మన్ ప్రసాదరెడ్డి ప్రారంభించారు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై అమీర్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపోట ములను సమానంగా చూడాలన్నారు

## అంగన్వాడి కేంద్రాల ద్వారా బలమైన పౌష్టికాహారం



భీమవరం, మే 16 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి కేంద్రాల రూపురేఖలను మార్చి బలమైన పౌష్టికాహారాన్ని అందించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక మెనూ తయారుచేసి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాయలం గ్రామంలో రూ.14 లక్షల 40 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంగనవాడి భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వ సొంత భవనాలలో ఏర్పాటు చేస్తున్నామని దీనిలో భాగంగానే రాయలం గ్రామంలో అంగన్వాడి భవనాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రజల పట్ల ముఖ్యమంత్రి ఎంతో శ్రద్ధ చూపుతున్నారని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు మాదిరిగా, పిల్లలకు మేనమామగా బాధ్యత తీసుకుని పనిచేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా ప్రస్తుతం తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు కాలేదని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో రాష్ట్రంలో స్వర్ణపాలన జరిగిందని, తిరిగి నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో రెండు అడుగులు ముందుకేసి స్వర్ణపాలన అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, మాజీ ఏఎంసి ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చినమిల్లి శ్రీనివాస్, చినమిల్లి నాగన్న, చినమిల్లి వెంకటరాయుడు, చెల్లబోయిన బుజ్జి, కండిబోయిన గిరి , కండిబోయిన వాసు, పస్తుల రాంబాబు, ప్రదీప్, క్రిస్టఫర్, చినమిల్లి తాతాజీ, అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మే 16 ప్రజా పాలన ప్రతినిధి గడపగ డప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జగన్మోహన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు అ క్ర మంలో పల్లగిరి గ్రామంలోగడపగడపకు మన ప్రభు త్వం నిధులు రూ.20 లక్షలతో సిసి రోడ్లు మరియు సి సీ డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూపల్లగిరి గ్రామ సచివా లయ పరిధిలో ప్రజలు తెలిపిన సమస్యలను ప్రాధా న్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఈ సచివాల యానికి మంజూరైన రూ.20 లక్షల నిధులలో డ్రైనేజీ ల నిర్మాణాలకు రూ.14.35 లక్షలు సిసి రోడ్ల నిర్మా ణాలకు రూ.5.65 లక్షలు కేటాయించామన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవికిరణ్ రెడ్డి, చిలు కూ రి బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల రాము, మాజీ ఎంపీ టీసీ కటారపు సురేష్ బాబు, కో ఆప్షన్ అలీషా,నా యకులు మానుకొండ కృష్ణారెడ్డి, చాగంటి శ్రీనివాస్ రె డ్డి, నెలకుదిటి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు

## ఉవ్వెత్తున లేసిన పసుపు సైన్యం




కంచికచర్ల మే 16 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర తెలు గుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ బాబు చేస్తు న్న యువగళం పాదయాత్ర వంద రోజులు అయిన సందర్భంగా ఆ పాదయాత్రకు మద్దతుగా మాజీ ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్య పరిటాల దగ్గర నుంచి కం చికచర్ల వరకు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రకు పసుపు సైన్యం ఊహించని రీతిలో తరలిరావడం తె లుగుదేశం పార్టీ పుంజుకున్నదని చెప్పడంలో ఎలాం టి అతిశయోక్తి లేదు అనుహ్యారీతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ పాదయాత్రకు మద్ద తుగా పలికి ఎండను సైతం లెక్కచేయకుండా పాద యాత్రలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మె ల్యే సౌమ్య మాట్లాడుతూఆంధ్రుల ఆత్మగౌరవం కాపా డే మన యువనేత నారా లోకేష్ అన్నారులోకమంతా మెచ్చిన నాయకుడు నారా లోకేష్ అన్నారుఈనాడు లోకేష్ మాట్లాడే తీరు ప్రశ్నించే విధానంతో అధికార పార్టీ నేతలకు కింద నుంచి పై వరకు వణుకు పుడు తుందన్నారుపాదయాత్రకు సంఘీభావంగా రెండు రో జుల కాల వ్యవధిలోనే ఎండను సైతం లెక్కచేయ కుం డా విచ్చేసిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా ఆమె పాదాభివందనంచేశా రు

## సత్తెనపల్లి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఫిజియోథెరపీ సేవలు పేదలకు వరం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: తాలూకా ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వివిధ జబ్బులతో పేషంట్లు వస్తుంటారు. అందులో చాలా మంది కీల్ల నొప్పులు, పక్షవాతం, కండరాల సమస్యలతో ఎక్కువమంది వస్తున్న తరుణంలో,వారికి ఫిజియోథెరపీ సేవలు వారికి ఓ వరంలా మారాయి. నిత్యం వారు అందిస్తున్న సేవలను వివరిస్తూ, పుట్టుకతోనే నడవలేని పిల్లలకు మరియు ఫిజియోథెరపీ అవసరమైన పిల్లలకి 80 శాతం క్యూర్ చేసి వారి తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తం చేపించిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్. జీవన్ జ్యోతి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలకు ఈ సేవలే నిదర్శనమనిలి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ అన్నారు. మున్ముందు ఇలానే ఏ సమస్యకు ఐనా ట్రీట్మెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వుంటుందనే భావన ప్రజల్లో కలుగుతుందన్నారు.

## అవ్వారు పవన్ తేజ భవిష్యత్‌లో మరింత ఉన్నతిని సాధించాలి...



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి:సత్తెనపల్లి పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ విద్యా సంస్థలు లో విద్యనభ్యసించి 10 వ తరగతి ఫలితాలు లో..581 మార్కులు సాధించిన 19 వార్డ్ కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు కుమారుడు పవన్ తేజ 12 వార్డ్ కౌన్సిలర్ లోక మాధవ గారి అధ్వర్యంలో వారి షాప్ లో సత్తెనపల్లి పురపాలక వైస్ చైర్మన్ మరియు వైసీపీ కౌన్సిలర్స్ ..శాలువా తో సన్మానించి,స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 12 వార్డ్ కౌన్సిలర్ లోక మాధవ 10 వ తరగతి లో ప్రతిభ కనబరిచిన అవ్వారు పవన్ తేజ కు ఫ్యాన్ గిఫ్ట్ గా అందిచారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి పురపాలక వైస్ చైర్మన్ కోటేశ్వర రావు నాయక్, 12 వార్డ్ లోక మాధవ,24 వార్డ్ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్,20 వార్డ్ కౌన్సిలర్ కుకుట్ల శ్రీనివాస రావు,13 వార్డ్ కౌన్సిలర్ బండి మల్లికార్జున రెడ్డి,9 వార్డ్ కౌన్సిలర్ మోషే,2 వార్డ్ కౌన్సిలర్ నారాయణ,కో ఆప్షన్ సభ్యులు తుమ్మల వెంకటేశ్వర రావు 8 వార్డ్ ఇంఛార్జి రవితేజ లు మాట్లాడుతూ.. అవ్వారు పవన్ తేజ భవిషత్ లో విద్యలో మరింత గా రాణించి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.

## కొత్త డీజిల్‌ని జియో-బిపి ప్రారంభం


గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ కస్టమర్ల కొరకు డీజిల్ ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువెళుతూ యాక్టివ్ టెక్నాలజీతో తన డీజిల్ ప్రారంభాన్ని జియో–బిపి ప్రకటించింది. కంపెనీ యొక్క నెట్‌వర్క్ వ్యాప్తంగా లభించే ఈ కొత్తగా మొదలు చేయబడిన అడ్డిటివైజ్డ్ డీజిల్, ట్రక్కు యజమానులకు 4.3 శాతం మెరుగైన ఇంధన సామర్థ్యాన్ని కలిగిస్తూ సంవత్సరానికి ఒక్కో వాహనానికి రు. 1.1 లక్షల వరకూ ఆదా చేస్తుంది. ఈ కొత్త అధిక పనితీరు డీజిల్ అందజేత జియో–బిపి ఔట్‌లెట్లు అన్నింటి వద్దనూ లభిస్తుంది. భారతీయ మార్కెట్‌లో మొట్టమొదటిసారిగా ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా మామూలు ధరలతోనే అందజేయబడుతుందని జియో–బిపి సిఈఓ హరీష్ సి మెహతా పేర్కొన్నారు.

# మహనీయులకు మరణం లేదు..

### అన్న ఎన్టీఆర్ పల్నాటి పులి డాక్టర్ కోడెల జయంతి వేడుకల్లో యువనేత డాక్టర్ కోడెల శివరాం బాణా సంచాలతో లండన్ లో అంబరాన్ని అంటిన్న మహనీయుల జయంతి వేడుకలు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ నలుమూలలో నేడు తెలుగు వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే ఆ ఆత్మగౌరవాన్ని కాపాడిన అన్న నందమూరి తారకరామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అటువంటి మహనీయులకు మరణం లేదని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. అన్న ఎన్టీఆర్ 100వ జయంతి మరియు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద రావు 75వ జయంతి వేడుకలు లండన్ లోని ఎన్నారై విభాగం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ లండన్ విభాగం నాయకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం కు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జరిగిన పెద్దల జయంతి వేడుకల్లో యువ నేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది ఒక విద్యాలయం వంటిదని అటువంటి పార్టీలో తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో పాటు అనేకమంది రాష్ట్రస్థాయి నేతలు ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించారని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా తెలుగు వారందరూ ఏకం కావాలి తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఒకటిగా ఉండాలి అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో తాను ఒక కార్యకర్తగా ఉండడం తనకు ఎంతో గర్వంగా ఉందని యువ నేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలకు అన్న ఎన్టీఆర్, చంద్రబాబు తర్వాత పెద్దదిక్కుగా ఉన్న కోడెల శివప్రసాదరావును ఎన్నో రకాలుగా ప్రస్తుత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసి మానసికంగా క్షోభ పెట్టిందన్నారు. కోడెల వారసుడిగా ప్రజల పక్షాన నిలబడి కోడెల శివప్రసాదరావు ఆశయాలను కొనసాగించేందుకు ఎంత దూరమైనా మొండిగా నిలబడతానని, కోడెల కుటుంబంపై ఎన్ఆర్ఐ విభాగం తెలుగుదేశం పార్టీ నాయకులు చూపిస్తున్న ప్రేమను రాగాలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని ప్రతి ఒక్క కార్యకర్తకు తాను రుణపడి ఉంటానని యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. తన తండ్రి తర్వాత తండ్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఆశయాలు అండదండలతో, సోదర సమానుడు యువనేత నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి తీసుకు రావాలి అనే నినాదంతో పార్టీ కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అందుకు ఎన్నారై విభాగం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా కృషిచేసి సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి దోహదపడాలని యువనేత డాక్టర్ కోడెల శివరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నారై విభాగం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక లండన్ ప్రాంతంలోని విదేశీయులు, తెలుగువారు కూడా ఆశ్చర్యపోయే విధంగా నిర్విరామంగా బాణాసంచా కాల్చి జయంతి వేడుకలు అంబరాన్ని తాకేలా నిర్వహించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 17, మే 2023

# కన్నడ పౌరసమాజ ప్రజాస్వామ్య విజయం

కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఒక ఉక్కపోత వాతావరణంలో కొంత హాయిని కలిగించే గాలిలా ఉన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, దాని నాయకత్వం తాము ఏది చేసినా చెల్లుతుందని, తమకు ఎదురులేదని ఒక భయానక స్థితిని కల్పించాయి. ఈ కాస్త ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతుందా, రాజ్యాంగ విలువలు నిలదొక్కుకోగలుగుతాయా, అసలు రాజ్యాంగం ఈ ధాటికి నిలుస్తుందా అన్న కొన్ని మౌలిక సవాళ్లు దేశం ఎదుర్కొంటున్నది. భారతీయ జనతాపార్టీ కేవలం ఇతర రాజకీయ పార్టీల వలె నిర్మాణమైతే సమస్య ఏం లేదు. సమస్యల్లా ఆ పార్టీని నడిపించే మాతృసంస్థల భావజాలమే జటిలమైన సమస్య. రాజ్యాంగ విలువలు ఒక్కరోజు పుట్టినవి కావు. వాటి వెనుక ప్రపంచవ్యాప్త ప్రజాపోరాటాలు, స్వాతంత్రోద్యమాలు, అసాధారణమైన త్యాగాలు, నూతన మానవ విలువలు, ఉన్నతమైన, ఉదాత్తమైన మానవ సంబంధాలు వాటి పునాదుల్లో ఉన్నాయి. చరిత్ర ముందుకుపోవడం, మానవ నాగరికత మరింత వికాసం చెందడానికి ఉన్నతమైన విలువలతో కూడిన నాగరిక సమాజం నిర్మాణం దిశలో ప్రయాణం ఉండాలి. సమాజాన్ని, ప్రజలని ముఖ్యంగా బలహీనులలని ప్రేమించే తాత్వికత కావాలి. మనుషులని ద్వేషించడం, తమ భావజాలాన్ని అంగీకరించని వారిని ద్రోహులుగా, శత్రువులుగా భావించడంలోనే ప్రమాదం ఉంది. ఇవాళ సమస్యల్లా ఇలాంటి భావజాలమే. ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీయైనా తన భావజాలాన్ని ప్రచారం చేసుకోవచ్చు. కాని ప్రతిపక్ష పార్టీలని రాజ్య యంత్రాంగాన్ని ఉపయోగించి భయభ్రాంతులకు గురిచేయడం గతంలో ఇందిరాగాంధీ పాలనలో కొంత జరిగినా, బిజెపితో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఆ ధోరణులకు అడ్డుకట్ట వేయగలిగారు. ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీని నడిపిస్తున్న శక్తులు తాము ఏది చేసినా, చట్టబద్ధ పాలనను ఖాతరు చేయకపోయినా, తాము ద్వేషించే వారి మీద ఏ దాడి చేసినా తమకు పూర్తి రక్షణ ఉంటుందనే బలం దీర్ఘకాలంలో చట్టబద్ధ పాలనకు ప్రమాదమే కాక, చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటే సమాజం అన్ని సమూహాలు క్రమక్రమంగా అదే మార్గం పడితే ఇక మిగిలేది ఒక అరాచక వ్యవస్థే. ఈ చారిత్రక నేపథ్యంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలను చూడవలసి ఉంటుంది. గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక విలువలతో కూడిన పార్టీ అని ఎవ్వరూ అనుకోవడం లేదు. అయితే ఆ పార్టీకి మద్దతిస్తున్న శక్తులు ద్వేషభావజాలంతో మండిపోతున్నవి కావు. వాళ్లు కొంతైనా రాజ్యాంగ విలువలను గౌరవిస్తారని, మెరుగైన పాలనను అందిస్తారని, ప్రజల సంక్షేమం గురించి కొంత పట్టించుకుంటారని కర్ణాటక సమాజం భావించింది. ఐదు సంవత్సరాలుగా కర్ణాటక సమాజం ఎదుర్కొన్న శాంతిభద్రతల సమస్య, మతపర ద్వేషం కర్ణాటకలోని పెట్టుబడిదారీ శక్తులకు కూడా సమస్యాత్మకమైంది. ఒక దశలో పారిశ్రామిక సంస్థలు, ఐటి రంగం, తాము బెంగళూరు నుంచి చెన్నై లేదా హైదరాబాద్‌కు తమ పరిశ్రమలను తరలిస్తామని హెచ్చరించారు. నిజానికి భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చాక పెట్టుబడికి, సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనాకి కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ మద్దతు ఇవ్వడమే కాక, వాళ్లు కోరుకున్న అన్ని రాయితీలను కల్పించింది. ఈ రాయితీలతో పాటు పెట్టుబడి ఒక సామరస్య, సౌభ్రాతృత్వ సమాజాన్ని కోరుకుంటుంది. ఈ అభివృద్ధి నమూనా తీవ్రమైన అసమానతలకు దారితీసినప్పుడు అనివార్యంగా సమాజంలో అసంతృప్తి పెరుగుతుంది. ఈ అసంతృప్తిని ఎదుర్కొనడానికి అధికార పార్టీ ఎన్నుకున్న మార్గాన్ని కర్ణాటకలోని కార్పొరేట్ శక్తులు హర్షించలేదు. భారతీయ జనతా పార్టీ ఈ వైరుధ్యంలో చిక్కుకుంది. కర్ణాటక సమాజానికి ఒక సుదీర్ఘమైన ప్రజాస్వామ్య, ఉదారవాద సంస్కృతి, సంస్కారం ఉంది. బసవన్న ఆలోచనాధార, నిచ్చెనమెట్ల సమాజాన్ని ప్రశ్నించి సామాజిక న్యాయభావనకు బలమైన బీజాలు వేసింది. ఆ తర్వాత ఎంతోమంది కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు, సినిమా స్రష్టలు దాకా బసవన్న ఆలోచనాధారని సుసంపన్నం చేశారు. ఈ ఆలోచనాధార నుంచే దేవనూరు మహాదేవ లాంటి అద్భుత రచయిత ఎదిగారు. సమకాలీన కర్ణాటక సమాజంలో ఆయన ప్రభావం దళితశక్తుల మీదే కాక అన్ని ప్రజాస్వామ్య శక్తుల మీద విస్తృతంగా ఉంది. ఆయన జీవన శైలి చూస్తే నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరత మనను ఆకట్టుకుంటాయి. ఈ నైతిక శక్తి వలన ఆయన రాసిన "ఆర్ఎస్ఎస్: దాని లోతుపాతులు" అనే పుస్తకం లక్షల కాపీలు అమ్ముడుపోయాయి. తన పుస్తక ప్రచురణ హక్కుని తెలంగాణలో కాళోజీ లాగే ప్రజలకు ఇచ్చారు. ఈ పుస్తక ప్రభావం కర్ణాటక సమాజం మీద, ఎన్నికల మీద ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పడింది. సమాజంలో ద్వేష రాజకీయాలు పుంజుకున్నప్పుడు కవులు, రచయితలు ఎలాంటి పాత్ర నిర్వహించాలో ఆయన నుంచి నేర్చుకోవలసి ఉంటుంది. ప్రజాస్వామ్య వారసత్వం వల్ల కర్ణాటకలో ఒక సజీవమైన పౌరసమాజం ఉంది. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాల్లో పౌరసమాజ ఛాయలు కూడా కనిపించవు. పౌర సమాజంలో పని చేస్తున్న 102 ప్రజాసంఘాలు తమ విభేధాలను పక్కకు పెట్టి అందరూ కలిసికట్టుగా గత ఆరు నెలలుగా రాత్రింబవళ్ళు కష్టపడ్డారు. వాళ్ళు చేసిన కృషి నమ్మశక్యం కాని ఎత్తులో ఉంది. వాళ్లు ఎద్దురే కర్ణాటక, మేలుకో కర్ణాటక అనే నినాదం చేపట్టారు. వాళ్లు 250 వర్క్‌షాప్స్, 103 నియోజకవర్గాల్లో, 192 బృందాలుగా ఏర్పడి, ఐదువేల మంది కార్యకర్తలు పనిచేశారు. వీళ్లు నలభై ఒక్కవేల కుటుంబాల వివరాలు సేకరించారు. 650 పోస్టర్స్, ఎనభై వీడియోలు, ఏడు ఆల్బమ్‌లను విడుదల చేశారు. పది లక్షల కరపత్రాలను పంచారు. అంతేకాక చిన్న చిన్న పార్టీల నుంచి పోటీ చేస్తున్న 49 మంది అభ్యర్థులను పోటీ నుంచి విరమించుకునేలా ఒప్పించారు. వంద విలేఖరుల సమావేశాలు నిర్వహించారు. యాభై ధర్నాలు (రైతులు, కార్మికులు, దళితులు, స్త్రీలు, విద్యార్థులు, ఆదివాసీలతో) నిర్వహించారు. మొత్తంగా 31 జిల్లాలలో 151 తాలూకాలలో ప్రచారం చేశారు. ఈ వివరాలు చూసిన ఎవరికైనా ఆశ్చర్యం వేయక తప్పదు. భారతీయ జనతాపార్టీ విజయంలో చాలా అంకితభావంతో పనిచేసే వేలాది కార్యకర్తలున్నారు. ఏ ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఇలాంటి కార్యకర్తలు లేరు. ఆ పార్టీ బలమంతా ఈ కార్యకర్తలే. వారి కృషికి సమానస్థాయిలో కర్ణాటకలో ఈ ప్రజాసంఘాల కార్యకర్తలు పనిచేశారు. కర్ణాటక చేసిన ఈ ప్రయోగం చాలా విలువైనది. వాళ్లు ఎక్కడా ఫలానా పార్టీకి ఓటు వేయండి అని ప్రచారం చేయలేదు. విద్వేష రాజకీయాలకు మద్దతు ఇవ్వకండి అని మాత్రమే ప్రచారం చేశారు. ఎక్కడా భారతీయ జనతా పార్టీ పేరు కూడా తీసుకోలేదు. ఎన్నికల రాజకీయాలకు బయట పనిచేశారు. వాళ్లు చేసిందల్లా పౌరసమాజ చైతన్యాన్ని పెంచడం. ప్రజాస్వామ్య సమాజాలు, దేశాల భవిష్యత్తును రాజకీయ పార్టీలకే వదలకూడదు. మనదేశంలో అమలులో ఉన్న అభివృద్ధి నమూనా నిర్బంధం లేకుండా అమలుచేయడం సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ కాలంలో కూడా ఎన్నో నిర్బంధ చట్టాలు వచ్చాయి. భిన్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల వ్యవహారశైలిలో ఈ నియంతృత్వ ప్రవర్తన చూడవచ్చు. ఈ అభివృద్ధి స్వభావమే అలాంటిది. దీనికి తెలంగాణయే పెద్ద ఉదాహరణ. ఒక సామాజిక ఉద్యమం నుంచి ఆవిర్భవించిన పార్టీ ప్రవర్తన మిగతా పార్టీలకు భిన్నంగా లేదు. ఇలాంటి చారిత్రక సందర్భంలో ఏ సమాజంలోనైనా ప్రజాస్వామిక విలువలను కాపాడుకోవడం చైతన్యవంతమైన సమాజానికే సాధ్యం.

# మహారాష్ట్రలో మళ్లీ బిఆర్ఎస్ గులాబీ తుఫాను




తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు, వ్యవసాయానికి సమృద్ధిగా నీరు, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు, దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళ్లులేని వారికి పథకాలు, రాష్ట్రం లేదా ఇంత అభివృద్ధి పథకంతో సత్తా చాటిన రాష్ట్రం.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిని చేసి చూపించాలనే దృక్పథం కలిగిన నాయకుడు. తెలుగు మాట్లాడే మరియు సరిహద్దు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని, ఆసక్తిగల అభ్యర్థులు మరియు క్రియాశీల కార్యకర్తల కలయిక నాందేడ్‌లో మళ్లీ నిర్వహించబడుతుంది. భారతదేశంలోని నాందేడ్ జిల్లా తెలంగాణ సరిహద్దులో ఉన్నందున మరియు తెలంగాణ రాష్ట్రానికి దగ్గరగా ఉన్నందున, అక్కడ జరుగుతున్న ప్రణాళికలు మరియు అభివృద్ధి గురించి ప్రజలకు తెలుసు. అందుకే నాందేడ్ జిల్లా సరిహద్దు ప్రాంతాలకు చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు, సామాజిక సంస్థలు ఆ పార్టీ వైపు ఆకర్షితులవుతుండడంతో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు, అధికారులు కూడా ఈ పార్టీలో చేరుతున్నారు. నాందేడ్ జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి చాలా మంది ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రానికి వెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతాల నుంచి చాలా మంది సందర్శకులు రావడంతో కదలికలు ఎక్కువగా ఉన్నాయి. మహారాష్ట్రలో అత్యధికంగా తెలుగు మాట్లాడే వారి సంఖ్య నాందేడ్ జిల్లాలో ఉంది. ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రాన్ని విడదీయడానికి అంతులేని కృషి, కృషి, సంకల్పం మరియు పట్టుదల చివరకు విజయం సాధించింది, ఆ తర్వాత విడిపోయిన రాష్ట్ర సరైన అభివృద్ధి కోసం కుటుంబం మొత్తం ఈ సమస్యకు తమను తాము అంకితం చేసింది. ఒక రాష్ట్ర విభజన తర్వాత మరో రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందాలో అభివృద్ధి చేసి చూపించారు. తెలంగాణ రాష్ట్రంలాగా యావత్ భారతదేశంలో అభివృద్ధి చెందాలనే చిత్తశుద్ధితో రాష్ట్ర స్థాయి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఇందుకు ఎంతో మంది ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు ముందుకు వస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి జాతీయ పార్టీగా మారేందుకు ఆ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చారు. భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీగా అవతరించిన తర్వాత యావత్ భారతదేశాన్ని తెలంగాణ తరహాలో అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మనస్ఫూర్తిగా కృషి చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పద్ధతి నేర్చుకోవలసిన విషయం. గత తొమ్మిదేళ్లలో బహిరంగ సభల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు వాటిని కూడా నెరవేర్చారన్నారు. మహారాష్ట్రలో ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న మాట వాస్తవమేనని ఆయన ఓ బహిరంగ సభలో అన్నారు. మహారాష్ట్రలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నప్పుడు, తెలంగాణ రాష్ట్రంతో పోలిస్తే ప్రభుత్వం నుండి అతనికి లభించే సహాయం చాలా తక్కువ. ప్రభుత్వం అందించే సాయం కూడా సమయానికి అందకపోవడంతో వారి ఇంటి వ్యక్తులు ఒక్కొక్కరుగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో చూస్తే రైతు చనిపోతే, ఆత్మహత్యలు చేసుకుంటే అతని ఇంటికి ఎనిమిది నుంచి పదిహేను రోజుల్లో ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం రైతు బంధు యోజన పేరుతో పంపుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆయన అమలు చేసిన పథకాలను కచ్చితంగా అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం చాలా పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేశారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటి చూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటి చూపు అనే ఉచిత పథకాన్ని అమలు చేస్తోంది. రయుతు బంధు యోజన అంటే షెట్కారీ బాంధవ్ యోజన చాలా ప్రభావవంతంగా ఉంటుంది మరియు రైతులకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రసవం తర్వాత తల్లీ, బిడ్డకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ కేసీఆర్ కిట్ అనే పథకం అమలవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే నిరుపేద కుటుంబాల తల్లి, బిడ్డలకు ఈ పథకం ఎంతో అవసరం. శివారును నీటి రహితంగా తీర్చిదిద్దేందుకు మిషన్ కాకతీయ పేరుతో పథకం అమలుచేస్తున్నామని, తాగునీటి కోసం అల్లాడిపోకుండా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిలు అందించేందుకు మిషన్ భగీరథ పథకం చేపడుతున్నామన్నారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలో హరిత హారం పథకాన్ని ప్రారంభించారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్రంలో నివసించే వధువుకు లక్ష రూపాయల కల్యాణలక్ష్మి పథకం, మైనార్టీ ముస్లింలకు షాదీ ముబారక్ పథకం అమలు చేస్తున్నారు. వృద్ధులు, పేదల కోసం ఆసరా పింఛన్ పథకాన్ని అమలు చేస్తున్నారు. బాలింతలు, గర్భిణులకు పాలు, గుడ్లు పంపిణీ చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారు. పేదల కోసం ఆవాస్ యోజన అనేది పేదలకు పటిష్టమైన ఇళ్లను నిర్మించడానికి అమలు చేయబడిన పథకం, దీనిని తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్ యోజన అని పిలుస్తారు. ధంగర్, యాదవ్, గొల్ల సమాజం వారి కుటుంబాలకు జీవనోపాధిని అందించడానికి మరియు సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. దళితులతో పాటు భూమిలేని దళిత మహిళలకు కూడా భూ పంపిణీ పథకం అమలవుతోంది. ఈ పథకాలు అమలవుతున్నప్పటికీ, దేశంలో చాలా మంది చదువుకున్న నిరుద్యోగ యువకులు ఉన్నారని, వారికి కూడా ఉపాధి లభించేలా కొన్ని చర్యలు లేదా కొన్ని పథకాలు అమలు చేయాలి. ఇటువంటి పథకాలు కూడా చాలా సక్రమంగా అమలు చేయబడతాయి. ఇందులో ఏ ప్రభుత్వ, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా ప్రణాళికను సక్రమంగా అమలు చేస్తున్నారు.

**డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గే**
**బిలోలి జిల్లా. నాందేడ్.**
**8888087513, 7720899089**

# 'కర్ణాటక' భారత్ భవిష్యత్తు కాదు



ఇల్లుఅలుకగానే పండుగ కాదు. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పురాతన పార్టీ అనుకూల మేధావులు రకరకాల విశ్లేషణలు ప్రారంభించారు. ప్రధానమైన విశ్లేషణలు మూడు ఉన్నాయి. అవి: (1) ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, రాహుల్ గాంధీకి మధ్య పోటీగా ఈ ఎన్నికలు జరిగాయి కాంగ్రెస్ విజయం మోదీపై రాహుల్ విజయమేబీ (2) దక్షిణాదిలో బిజెపి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్న అంచనాబీ (3) కర్ణాటక ఎన్నికలు జాతీయ స్థాయిలో మోదీ సారథ్యంలోని బిజెపి పతనానికి సంకేతం. ఈ మూడు వాదనలూ తప్పే. కర్ణాటక ఎన్నికలు జాతీయ స్థాయి ఎన్నికలు కావు. ఒక రాష్ట్ర పరిధిలో జరిగిన ఎన్నికలు ఇవి. బిజెపి అగ్రనాయకుడిగా ప్రధాని మోదీ సహజంగానే తమ పార్టీకి ప్రచారం చేశారు. బిజెపిలోనే కాదు జాతీయ స్థాయిలో మోదీకి మించి అత్యంత ఆకర్షణ గల నాయకుడు మరెవరూ లేరన్న విషయంలో ఎవరికీ సందేహం లేదు. అందువల్ల ఆయన క్రమశిక్షణ గల కార్యకర్తగా ప్రచార భారాన్ని తాను కూడా నిర్వహించారు. ఎవరికీ రానంత ఉధృతమైన ప్రజా ప్రతిస్పందన ఆయనకు లభించిందన్న విషయం కూడా ఎవరూ కాదనలేరు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు మోదీ పరిపాలనపై ప్రజల తీర్పు ఎంత మాత్రమూ కాదు. అదే సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వ సమర్థతకు అవి రుజువు కాదు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ విజయం సాధించిందని, మోదీ దెబ్బతిన్నారని సంబరాలు పడుతున్న వారంతా ఎన్నికల సమయంలో ఈ ఎన్నికలను మోదీ–రాహుల్ పట్ల పోటీగా ఎందుకు అభివర్ణించలేదు? మోదీతో సమానంగా రాహుల్ విస్తృతంగా ఎందుకు ప్రచారం చేయలేదు? నామమాత్రంగా ప్రచారం చేసి ఎందుకు తప్పుకున్నారు? ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ విజయానికి ఘనత రాహుల్ గాంధీకి ఇవ్వడం వందిమాగధులకు సులభం. నిజానికి మోదీ ప్రచారం మూలంగా అనేక నియోజకవర్గాల్లో బిజెపి విజయం సాదించిందని, ఓటు శాతం పెంచుకున్నదని చెప్పేందుకు ఆధారాలున్నాయి, రాహుల్ గాంధీ వల్ల ఒక్క ఓటు కూడా పెరిగిందని చెప్పడానికి ఏ ఆధారమూ లేదు. రాహుల్ గాంధీ నాయకత్వమే జాతీయ స్థాయిలో ప్రజలు కోరుకున్నట్లయితే జలంధర్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి విజయం సాధించేవారు కదా. మరి అలా జరగలేదు. 24 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో గెలుస్తూ వచ్చిన కాంగ్రెస్ ఈ సారి పరాజయం పాలైంది. ఈ ఫలితాన్ని కాంగ్రెస్ భావజాలం గల పరిశీలకులు ఉద్దేశపూర్వకంగా విస్మరించారు. ఇంతెందుకు? రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర జరిపినప్పటికీ గత ఏడాది జరిగిన గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయింది. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దక్షిణాదిలో బిజెపి తుడిచిపెట్టుకుపోయిందని వాదనలు చేస్తున్న వారు కూడా వాస్తవాలు పరిగణించడం లేదు. 2018లో బిజెపి 36.35 ఓట్లతో 104 సీట్లు సాధించింది. ఈ ఎన్నికల్లో కూడా బిజెపి ఓట్ల శాతం ఏ మాత్రం తగ్గలేదు. అంటే కర్ణాటకలో బిజెపికి ప్రజాబలం ఏ మాత్రం తగ్గలేదన్నట్లేకదా. మోదీ ఉధృతంగా ప్రచారం చేసిన బెంగళూరులో బిజెపి ఆరు శాతం ఓట్లు పెంచుకున్నది. దక్షిణ కర్ణాటకలో జనతాదళ్ ఓట్లు 8 శాతం తగ్గడం మూలంగా కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగి, బిజెపికి నష్టం చేకూరింది. కోస్తా కర్ణాటకలో బిజెపి ఓట్ల శాతం చెక్కుచెదరలేదు. ఇక్కడ బిజెపికి 47శాతం మేరకు ఓట్లు లభించాయి. కర్ణాటకలో తెలుగువారు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేశారని కాంగ్రెస్, ఆ పార్టీ నుంచి పుట్టిన కొన్ని ప్రాంతీయ పార్టీలు చేస్తున్న ప్రచారం కూడా పూర్తిగా అవాస్తవం. ఇక్కడ తెలుగువారు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బిజెపి గెలిచింది. 40 శాతం తెలుగు వారున్న బెంగళూరులోని 28 సీట్లలో 16 సీట్లు బిజెపి గెలుచుకున్నది. ఉదాహరణకు. ఎలహంకలో విశ్వనాథ రెడ్డి, బొమ్మనహల్లిలో సతీష్ రెడ్డితో సహా అనేక ప్రాంతాల్లో తెలుగువారు విజయం సాధించగా, తెలుగు ఓటర్లు మెజారిటీ బిజెపి అభ్యర్థులను గెలిపించి మోదీ నాయకత్వం పట్ల తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పుంజుకుంటుందని చెప్పేవారికి చరిత్ర తెలియదనే భావించాలి, 2019లో కాంగ్రెస్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. అందువల్ల కర్ణాటకలో గెలిచినంత మాత్రాన జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బిజెపికి ప్రత్యామ్నాయం అయ్యే అవకాశాలు ఎంత మాత్రమూ లేవు. ఒకవైపు కర్ణాటక ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఉత్తర ప్రదేశ్‌లో నగరపాలిక ఎన్నికలు జరిగాయి. మొత్తం 1420 సీట్లలో బిజెపికి 813 సీట్లు రాగా, సమాజ్‌వాది పార్టీకి 191, బిఎస్‌పికి 85, కాంగ్రెస్‌కు 77 సీట్లు మాత్రమే లభించాయి. వారణాసి, లక్నో, అయోధ్య, ఝాన్సీ, ప్రయాగ్‌రాజ్‌లతో సహా మొత్తం 17 మేయర్ స్థానాలను బిజెపియే కైవశం చేసుకుంది. అంతేకాదు, ఇదే సంవత్సరంలో జరిగే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఎన్నికల్లో బిజెపిని గట్టిగా ఢీకొని కాంగ్రెస్ తన సత్తాను నిరూపించుకోవడం అంత సులభం కాదు. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలు పదవులకోసం, సీట్ల కోసం కొట్లాడుకుంటున్నారు. మరో ఆరు నెలల్లో జరిగే తెలంగాణ ఎన్నికల్లో బిజెపి ధాటిని ఎదుర్కోవడం కోసం బిఆర్ఎస్ కాంగ్రెస్‌లు తీవ్రంగా చెమటోడుస్తున్న విషయం వారు కూడా కాదనలేరు. కర్ణాటకలో ఓడిపోయినప్పటికీ బిజెపికి ఆ రాష్ట్రంలో ప్రజాబలం ఏ మాత్రం తగ్గలేదన్నది వాస్తవం. అంతేకాదు, ఇవాళ దేశంలో బిజెపి, తన మిత్రపక్షాలతో కలిసి 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న మాట కూడా వాస్తవం, బిజెపి ఉధృతిని అడ్డుకోవడానికి దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసికట్టుగా ఏకమయ్యేందుకు ప్రయత్నించడమే బిజెపి శక్తికి నిదర్శనం, ఏ ఒక్క పార్టీకి బిజెపిని ఎదుర్కోగల శక్తి ఇవాళ దేశంలో లేదని ఆ పార్టీలకు తెలుసు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలు పూర్తిగా ఒక ప్రత్యేక నేపథ్యంలో జరగనున్నాయి. దేశంలో అభివృద్ధి, సుపరిపాలన, జాతీయ వాదం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపి తిరుగులేని పార్టీగా అవతరించింది. ఆయన సారథ్యంలో దేశంలో ఎక్కడ చూసినా లక్షల కోట్ల మేరకు మౌలిక సదుపాయాలు అమలు అవుతున్నాయి. వేల కోట్ల మేరకు ఎలాంటి మధ్యదళారులు లేకుండా ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో సంక్షేమ పథకాల పేరుతో బదిలీ అవుతున్నాయి. మరో వైపు అధికారం కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడే అవినీతిపరుల కూటమి మోదీ సారథ్యంలోని బిజెపిని ఏ రకంగానైనా గద్దెదించేందుకు ప్రయత్నిస్తాయనడంలో సందేహం లేదు, కాని ఈ అవినీతిపరుల ఆరాచక పాలన, అకృత్యాలు, కుటుంబ సభ్యుల దోపిడీ, విచ్ఛిన్నకర కార్యకలాపాల గురించి ప్రజలకు తెలుసు. కర్ణాటక ఎన్నికలు జాతీయ స్థాయిలో ప్రజల అభిప్రాయాలను మార్చలేవని, దేశ భవిష్యత్‌ను ప్రజలు ఏ మాత్రం పణంగా పెట్టేందుకు సిద్ధంగా లేరని కుహనా మేధావులకు ఇంకా అర్థం కావడం లేదు.

## రాష్ట్రంలో కుటీరపరిశ్రమల ద్వారా బి.సి.మహిళలలు ఆర్థిక ప్రగతి సాధించేలా సిఎం కృషి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కుటీర పరిశ్రమల ద్వారా బి.సి.మహిళలలు ఆర్థిక ప్రగతి సాధించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక రూపొందించేలా కృషి చేయాలని అఖిలభారత బి.సి. వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర పరిచయ కమిటీ మహిళా కన్వీనర్,ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన.గుణవతి అన్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధంగా ఈ ప్రతిపాదనను అమలు చేసినటకైతే, మహిళా ఆర్థికాభివృద్ధితోపాటు రాష్ట్రానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగా ఆదాయవనరులు సమకూరుతాయని ఆమె మంగళవారం నాడుఒక పత్రికాప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో మహిళలకోసం ఆసరా,చేయూత వంటి పధకాలను విజయవంతంగా అమలు జరుపుతున్న రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు మహిళా పారిశ్రామిక అభివృద్ధి అంశానికి ప్రాధాన్యత ఇచ్చినట్లయితే మంచి సత్ఫలితాలు సాధించవచ్చని ఆమె ఆశాభావం వ్యక్తపరిచారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికీ ఈమహిళా కుటీర పరిశ్రమలు ద్వారా అభివృద్ధి సాధించటం పెద్ద విషయం ఏమి కాదని డాక్టర్ గుణవతి తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసినట్లైతే సాంకేతిక విద్యను అభ్యసించిన మహిళలకు జూడా ఉపాధి కల్పించేవచ్చని ఆమె గుర్తు చేశారు. వ్యవ సాయ సంబందిత పరిశ్రమలతో పాటు,అను నిత్యం ప్రజలకు అవసర మైన పప్పుదినుసులు, పాలు,పుట్టగొడుగులు, మాంసం,ఇతర పౌష్టిక ఆహార సంబంధిత పరిశ్రమలు మహిళలు ద్వారా ఏర్పాటు చేస్తే,మహిళల ఆర్థికాభివృద్ధి సాదించటంతో పాటు రాష్ట్రం దేశానికే ఆదర్శప్రాయంగా నిలుస్తుందని డాక్టర్ గుణవతి ఆశాభావం వ్యక్తపరిచారు.

## పోషకాహారం అందితేనే నిజాభివృద్ధి

**మోడాల చంద్రశేఖర్ సీనియర్ పాత్రికేయులు**
**ధ్యాన వ్యక్తిత్వ వికాస నిపుణులు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో ఐదేళ్లలోపు చిన్నారులు పౌష్టికాహార లేమితో బలహీనపడుతున్నారు. ఇది అంగన్వాడీల్లో నెలవారి అభివృద్ధి పరిశీలనలోనే వెల్లడైంది. ఈ దుస్థితిలో పేద పిల్లలకు పోషకాహారం అందిస్తేనే, నిజమైన అభివృద్ధి. రాష్ట్రంలో 35, 700 అంగన్ వాడీలున్నాయి. అందులో నమోదైన 17.97 లక్షల చిన్నారులు నమోదయ్యారు. వీరిలో 20.16 శాతం శారీరక, వయసుకు తగని, ఏదో ఒక లోపంతో పిల్లలు బలహీనమయ్యారు. ఇందులో 5.38 శాతం చిన్నారులు తక్కువ బరువతో ఉన్నారు. 2.89% బక్క పలుచగా ఉన్నారు. 11.89% వయసుకు ఎత్తులో లేరనే గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అంగన్ వాడీల్లో నమోదైన చిన్నారుల అభివృద్ధికి, ప్రభుత్వ పాలకులు, శిశు సంక్షేమ శాఖ తీసుకునే చాలా నిర్ణయాలు తీసు కుంటున్నారు. అయినా అవి క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆపిల్లల ఆహారం కోసం కేటాయిస్తున్న నిధులు సరిపోవడం లేదని అధికారులే ప్రభుత్వ యంత్రాంగమే బాధపడుతున్నారు. ఇంకా నమోదు కానీ, ఆకలితో అలమటించే పిల్లలు వేల సంఖ్యలో ఉన్నారని సమాచారం. ఈ దుస్థితిలో పాలకులు కొంత శాతం సంపన్నుల ఆర్థికాభివృద్ధిని, రాష్ట్రాభివృద్ధిగా చెప్పడం ఇకనైనా మానాలి. అధిక శాతం ఉన్న పేదల పిల్లలకు, పూర్తి పోషకాహారం అందించాలి. అదే నిజమైన రాష్ట్ర అభివృద్ధి అవుతుంది.

## ప్రజల్లో చైతన్యం తెస్తున్న చిన్నారి ట్వింకిల్

**అందరూ చిన్నారిని స్ఫూర్తిగా తీసుకోవాలి**
**శ్రీకాకుళం ఇండియన్ఆర్మీకాలింగ్ ప్రిన్సిపాల్ బి. వెంకట రమణ**
**సామాజిక అవగాహన కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్.ఐ ప్రవళ్ళిక**
**పాల్గొన్న పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు**



శ్రీకాకుళం,ప్రజాపాలన ప్రతినిధి: చిన్నతనం నుండే ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రత్యక్షంగానే కాకుండా, పరోక్షంగా చేస్తూ రవీంద్రభారతి పాఠశాలలో నాలుగో తరగతి చదువుతూ పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల్లో చైతన్యం తెస్తున్న విధానం అందరిని ఆచ్చర్యపరుస్తుందని, చిన్నారి సామాజిక సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని శ్రీకాకుళం ఇండియన్ ఆర్మీ కాలింగ్ ప్రిన్సిపల్ వెంకట రమణ అన్నారు. సోమవారం స్థానిక 80 అడుగుల కూడలి లో ఆనుకొని ఉన్న ఆటస్థలంలో చిన్నారులు, యువకులు, పెద్దలు ప్రకార్డులను పట్టుకొని మరీ అందరిని ఆలోచింపజేసే విధంగా తమ వంతు కృషి చేసారు. మాస్క్ ను ధరించండి - కరోనాను జయించండి, హెల్మెట్ ధరించండి - ప్రమాదాలు నివారించండి, నిదానమే ప్రధానం, రక్త దానంతో ప్రాణాలు కాపాడుదాం, పేద వారికి మీకు తోచిన సాయం చెయ్యండి అంటూ తమదైన శైలిలో ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం వన్ టౌన్ ఎస్.ఐ. మొజ్జాడ ప్రవళ్ళిక మాట్లాడుతూ యువత చదువును వదిలి, చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, అమ్మాయిల వలలో పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. అలాగే వాహనాలను నడిపేటప్పుడు అతివేగమే కారణంగా ప్రమాదాలను కోరి తెచ్చుకోవటమే కాకుండా, ప్రమాదాలకు ఇతరులని కూడా బలి చేస్తున్నారని, నిదానమే ప్రధానమన్నారు. ఒక నిమిషం ఆలస్యమైనా , ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని, కన్న తల్లితండ్రులను ఇబ్బంది పెట్టకుండా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. అనంతరం చిన్నారిని, బి.వి. రమణను, వన్ టౌన్ ఎస్.ఐ. లను స్వచ్ఛంద సమస్త సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్.ఐతో పాటు చిన్నారులు, యువతీ, యువకులు, శ్రీకాకుళం ఇండియన్ ఆర్మీ కాలింగ్ సభ్యులు, జిల్ ఫౌండేషన్ సాయి, నంది ఉమా శంకర్, శివ, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు చరణ్, స్థానికులు పాల్గొన్నారు.

## ఉద్దానం కుటుంబానికి తోడుగా "ఉద్దానం హెల్పింగ్ సొసైటీ"



వజ్రపుకొత్తూరు ప్రజాపాలన ప్రతినిధి: :శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పుచ్చ.పుణ్యవతికి బ్రెయిన్ లో కణితి ఏర్పడడం వల్ల ఇటీవలే శస్త్రచికిత్స జరిగింది. శస్త్ర చికిత్సకు ఉన్నదంతా ఇంచుమించుగా ఏడు లక్షల వరకు ఖర్చుచేశారు. ఇప్పుడు ప్రతినెలా 8000 రూపాయల వరకు మందులకు అవసరమౌతుందని ఏం చెయ్యాలో అర్థంగా కాక, కుటుంబ పోషణ కూడా కష్టమౌతుంది. భర్త కన్స్ట్రక్షన్ కంపెనీలో రోజువారీ కూలి కావటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా స్థానికుల సాయంతో ఉద్దానం హెల్పింగ్ సొసైటీని సంప్రదించారు. స్పందించిన సభ్యులు వివరాలు సేకరించగా ఒక పాప కూడా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతుందని, కుమారుడుకి మూడు సంవత్సరాలని, కుటుంబ పరిస్థితి బాగోలేని కారణంగా దాతల సాయంతో సేకరించిన 10,000 రూపాయలను సోమవారం కుటుంబ సబ్యులకు అందించి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న వారికి సహాయం చేయడమే మా లక్ష్యమని, దాతలు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. సాయం చేయాలనుకునేవారు ఉద్దానం హెల్పింగ్ సొసైటీ నెంబర్ 95021 65668 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు రాజు, వాసు, ప్రశాంత్, చంటి, లోలాక్షి, రాహుల్, హరి, నరేష్ లు పాల్గొన్నారు,

## "మేము సైతం" అంటూ ముందుకు వచ్చి రక్త దానం చేసిన వనితలు



నరసన్నపేట ప్రజాపాలన ప్రతినిధి: :శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట లో సోమవారం "మేము సైతం" అంటూ ముందుకు వచ్చి రక్త దానం చేసిన వనితలకు పలువురు వక్తలు అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారని యోగ మాస్టర్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు తో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ 67వ జన్మదిన వేడుకలు నరసన్నపేట లో శనివారం ఘనంగా జరిగిన విషయం విదితమే. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట స్థానిక మారుతినగర్ జ్ఞానజ్యోతి కళాశాలలో జరిగిన రక్త దాన శిబిరానికి యువకులతో పాటు యువతులు కూడా మేము సైతం అనే నినాదముతో పోటీ పడుతూ ముందుకు వచ్చారని యోగ గురువు సందీప్ వారణాసి తెలిపారు. గురూజీ సమాజంలో యువతలో మార్పుతోపాటు, సత్ప్రవర్తన కలిగే విధంగా మలిచి ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. జన్మదినం సందర్బముగా న్యూ బ్లడ్ బ్యాంకు శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువకులతో పోటీ పడి యువతులు కూడా రక్తదానం చెయ్యటం చాల ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికైనా యువత మేల్కొని మీ రక్త దానంతో మరో నలుగురికి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఎస్. రవిప్రసాద్ , శ్రీకాకుళం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువులు సందీప్ వారణాసి,సురాడ రాంబాబు, దేశుల సురేంద్ర, జిల్లా అభివృద్ధి కమిటీ సిల్లా రమేష్, స్థానికులుతో పాటూ న్యూ బ్లడ్ బ్యాంకు నంది ఉమా శంకర్, కె.శివ, సంతోష్ లు పాల్గొన్నారు.

## ఇళ్ల దగ్గర ఇంత... వ్యాపారస్తుల దగ్గర అంత అని చెత్త పన్నుతో వ్యాపారం చేస్తున్న ఈ చెత్త ప్రభుత్వం..




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్. ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 31 వ రోజు కార్యక్రమం 37 వ డివిజన్ అధ్యక్షులు శిగినం శెట్టి రాము గుప్తా ఆధ్వర్యంలో మాని కొండ వారి వీధి జైన్ టెంపుల్ వద్దనుండి ప్రారంభించి 37వ డివిజన్ లోని పలు ప్రాంతాలలో పర్యటించడం జరిగింది.మానికొండ వారి వీధి లోని సంభావ్నాథ్ జైన్ ఆలయ అధ్యక్షులు రాజు సోలంకి ఆహ్వానం మేరకు సంభావ్నాథ్ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రాజు సోలంకి మహేష్ సత్కరించారు. పోతినమహేష్ మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 37 డివిజన్లోని జైన్ టెంపుల్ వద్ద నుండి ప్రారంభించి ప్రతి ఇంటికి కూడా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ముఖ్యంగా ఇక్కడ నివసించే ఆర్య వైశ్య సామాజిక వర్గానికి చెందినటువంటి పెద్దలు గాని , జైన్స్,మార్వడి మరియు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారందరూ కూడా మాకు ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారని, వ్యాపారాలు లేవు,పెట్టుబడులు పెట్టి పూర్తిస్థాయిలో నష్టపోయే స్థితికి వచ్చామని, రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిందని,ఉద్యోగాలు ,ఉపాధి లేదాని, పెట్టుబడులు రావడంలేదని, ఇదంతా రాష్ట్రానికి రాజధాని లేకపోవడం వల్లనేనని, రాజధాని పేరుతో విశాఖపట్నంలో గాని కర్నూల్ లో గాని ఒక ఇటుక మీద ఇటుక వేశారని , ఇవేమీ చేయకుండా కేవలం అమరావతి రాజధాని చంపేయడానికే ప్రజల మధ్య ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి మీరు సాధించింది ఏమిటని, రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టడమే తప్ప మీరు సాధించింది ఏమిటని దీనికి మీరు సమాధానం చెప్పాలని,, ,ఇక్కడ కమర్షియల్ ఏరియా అనే సాకుతో స్థానిక ప్రజల వద్ద నుండి చెత్త పన్ను 120 నుండి 150 రూపాయాలు వసూలుచేస్తున్నరని, ఇతర ప్రాంతాల్లో కేవలం 30 రూపాయలు వసూలు చేస్తున్నారని,37వ డివిజన్ అధ్యక్షులు రాము ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తవ్వా మారుతి, డివిజన్ అధ్యక్షులు కోరగంజి వెంకటరమణ, మల్లెపు విజయలక్ష్మి, రెడ్డిపల్లి గంగాధర్, షేక్ అమిర్ భాష, , పొట్నూరిశ్రీనివాసరావు,మొబీనా, తమ్మిన రఘు, రజిని, సబిన్కర్ నరేష్, పొలిచేరి రమేష్,బొట్టా సాయి నూనె సోమశేఖర్ ,బావిశెట్టి శ్రీను, బేతాళ రవికుమార్, పోలిశెట్టి శివ, హేమ కుమార్, నరేంద్ర, పండు, పవన్ కళ్యాణ్, ప్రశాంత్,జయ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## ఇనిసెట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన గురుసాయికిరణ్ పలువురు అభినందనలు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం: మే 7న జరిగిన ఇనిసెట్ (ఎయిమ్స్) ఫలితాలలో ప్రతిభ కనబరిచిన శ్రీ గురు సాయి కిరణ్ ను అభినందించిన కుటుంబ సభ్యులు పలువురు పెద్దలు ప్రజా ప్రతినిధులు. ఆల్ ఇండియా ఇనిసెట్ ఫలితాలలో మండలం పరిధిలో వేదిరేశ్వరం గ్రామంలో నివాసం ఉంటున్న సాయికిరణ్ అద్భుత ప్రతిభ కనబరిచి 592 వ ర్యాంకు సాధించాడు. ఇటీవల జరిగిన నీట్ పీజీలో 1562 వ ర్యాంకు సాధించాడు. గోకవరం మండలం కృష్ణుని పాలెం కు చెందిన ఎం.వి.వి.ఎన్ శ్రీనివాసరావు వెదిరేశ్వరం గ్రామపంచాయతీలో జేఏబిసిగా పనిచేస్తున్నారు. ఆయన తనయుడు మడక శ్రీ గురు సాయికిరణ్ 2016 ఎంసెట్లో 631 వ ర్యాంకు సాధించి విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేశాడు . ఇనిసెట్ పరీక్ష రాసిన సాయి కిరణ్ 592వ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు శ్రీనివాసరావు సునీతాంజలి తమ్ముడు సూర్య హేమంత్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తండ్రి శ్రీనివాసరావును,కుమారుడు సాయికిరణ్ ను వాడపల్లి దేవస్థానం చైర్మన్ శ్రీ రుద్రరాజు రమేష్ రాజు, గ్రామ సర్పంచ్ శ్రీ బొక్క కరుణాకరం, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, దండు సూర్యనారాయణ రాజు, పలువురు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది తదితరులు ఈ సందర్భంగా వారిని అభినందనించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాయత్రి కళాశాలను సందర్శించిన నాక్ బృందం



మునసబుపేట / శ్రీకాకుళం:ప్రజాపాలన ప్రతినిధి: గురజాడ విద్యా సంస్థల అనుబంధ సంస్థ గాయత్రీ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజిమెంట్ కళాశాలను బెంగుళూరు నాక్ బృందం సోమవారం సందర్శించింది. ఈ బృందంలో కేరళలోని కాలడి శ్రీ శంకరాచార్య సంస్కృత విశ్వ విద్యాలయం పూర్వపు ఉప కులపతి ఆచార్య డా. మోనిప్పల్లిల్ చంద్రశేఖర నాయర్ దిలీప్ కుమార్ చైర్ పర్సన్ గా, చెన్నైలోని అన్నామలై విశ్వ విద్యాలయం పూర్వపు ఆచార్యులు, విభాగాధిపతి డా. సుందరమూర్తి పెరుమాళ్ కో ఆర్డినేటర్ గా, సభ్యులుగా మంగళూరు కు సెయింట్ అలోయిసిస్ కళాశాల (అటానమస్) ప్రధానోపాధ్యాయులు, డా. ప్రవీణ్ మారిట్స్ ఎస్.జె వ్యవహరిస్తున్నారు. ఈ బృందం నేడు, రేపు కళాశాల వివిధ విభాగాలను తనిఖీ చేస్తారని, ప్రిన్సిపాల్ డా. పూలఖండం శ్రీనివాస్ రావు తెలిపారు. బృందం ఎన్.సి.సి కేడెట్స్ తో గౌరవ వందనము అందుకున్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం, వివిధ విభాగాల విభాగాధిపతులు స్వాగతం పలికి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డా. జివి. స్వామి నాయుడు, డైరెక్టర్ సంయుక్త రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. పూలఖండం శ్రీనివాస రావు, ఎన్.సి.సి ఆఫీసర్ వంగ మహేష్, జగదీశ్, కె. వి. వి. సత్య నారాయణ, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శృంగేరి మఠంలో జరిగిన గ్యాస్ లీక్ సంఘటనపై వివరాలు తెలుసుకుంటున్న చైర్మన్ కర్నాటి రాంబాబు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ. ఇంద్రకీలాద్రి. దుర్గగుడి చైర్మన్ రాంబాబు: శృంగేరి మఠంలో సోమవారం జరిగిన గ్యాస్ లీక్ సంఘటన నేపద్యంలో మంగళవారం. దుర్గగుడి చైర్మన్ రాంబాబు వంటశాలను సందర్శించారు. ఈ సందర్భంగా. మాట్లాడుతూ..చిన్న గ్యాస్ పైప్ లిక్ జరిగింది..ఎవరికి ఎటువంటి హానీ జరగలేదు..సిబ్బంది అప్రమత్తంతో ప్రమాదం తప్పింది..వంటశాలలో చిన్నచిన్న లోపాలను అధికారులు దృష్టికి తీసుకువచ్చాం..ఆలయ అభివృద్ధికి పాలకమండలి నిరంతరం సేవచేస్తుంది.. భక్తులకు పాలకమండలి సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉన్నారు..అన్నదానంలో ఉపయోగించే అరిటాకులను మిషన్ ద్వారా ఎరువులకు వేయించే ప్రయత్నం త్వరలోనే చేస్తాం..మిషను కొనుగోలు చేసేందుకు దాతలు ముందుకు వచ్చారు..దుర్గగుడిలో చిన్న చిన్న పొరపాట్లు ఉంటే ఆలయ అధికారులు దృష్టికి గాని పాలక మండలి దృష్టికి గాని తీసుకురావలసిందిగా చైర్మన్ భక్తులను కోరారు.. ఆయనతో పాలకమండలి సభ్యులు బుద్ధ రాంబాబు. పర్యవేక్షించారు.

## సూరాని కలిసిన జబర్దస్త్ ఫేమ్ అప్పారావు టీం



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: : నెల్లూరు లో గల వైకాపా రైతు విభాగం అధ్యక్షులు సూరాశ్రీనువాసులు రెడ్డి ని ఆయన స్వగృహంలో జబర్దస్త్ పెమ్ అప్పారావు , టీం మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో సూరా వెంట ఆయన సతీమణి జెడ్పీటిసి ప్రధీప కుటుంబ సభ్యులు కౌన్సిలర్ అందే ప్రత్యూష తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జబర్దస్త్ పెమ్ అప్పారావు మాట్లాడుతూ సూరా శ్రీనివాసులు రెడ్డి ని కలవడం సంతోషంగా ఉందని తెలిపారు.గతంలో ఎన్నో కార్యక్రమాలకు తమను ఆహ్వానించారని ఆయన కళాకారుల పట్ల ఎనలేని గౌరవంతో ఉంటారని తెలిపారు

## మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటన



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 08వ వార్డు నందు ది.16-05-2023 వ తేదీన మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. ప్రతిరోజూ అంతర్గత రోడ్లు శుభ్రం చేయించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కాలవలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుపేట డౌన్లో ప్రధాన కాలవను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ప్రధాన కాలవలలో బాబ్ కాట్ ను ఉపయోగించి పూడికలను తొలగించాలని ఆదేశించారు. మురుగు కాలవల వెంట పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం కాల్వలలో దోమల మందు పిచికారి చేయించడం తో పాటు సున్నం, బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమములో కో ఆప్షన్ సభ్యులు యం. దాసు గారు మరియు వార్డు ఇంచార్జ్ గుడివాడ సాంబశివరావు గారు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# దివ్యాంగుల సమస్యలను మరియు డిమాండ్లను వెంటనే పరిష్కారించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



పార్వతీపురం,ప్రజాపాలన ప్రతినిధి: పిడబ్ల్యుడి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ మరియు దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లాలో కేంద్రంలో గల ఆర్.సి.యం. స్కూల్లో దివ్యాంగుల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కానూరు శంకర్రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 జూన్ నెలలో ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వం ఏర్పాటు చేసి నవరత్నాలు కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసి డబ్బులు పంపిణీ చేస్తున్నారు. కానీ వికలాంగులు విషయంలో మన ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టి పడటం లేదు కేవలం రూ.3000/- పెన్షన్ మాత్రమే ఇస్తూ సరిపెట్టుకుంటున్నారు. వికలాంగులు విషయమై ఏవిధమైన సంక్షేమ కార్యక్రమం ఇప్పటివరకు మొదలుపెట్టలేదు. మాకు గతంలో ఉన్న సంక్షేమ పథకాలను కూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. కాబట్టి మన ప్రభుత్వం ఒకసారి వికలాంగులు విషయంపైన దృష్టి పెట్టి వికలాంగుల సంక్షేమ అభివృద్ధి చేయడానికి తమరు మాకు అండగా వుండి సహాయ సహకారాలు అందించి మా వికలాంగుల అభివృద్ధి, సంక్షేమం, హక్కులు, డిమాండ్లు ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని వెళ్తారని వేడుకోనుచున్నాం.

వికలాంగులు ప్రభుత్వం వారిని కోరుతున్న డిమాండ్లు

1. మన్యం జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల హిజ్రాల సంక్షేమ శాఖకు ఆఫీస్ ఏర్పాటు చేసి సంబంధిత సిబ్బందిని నియమించి దివ్యాంగులకు అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవాలి.

2. దివ్యాంగులు వివాహాలు చేసుకోవడం చాలా అరుదు అలాంటి దివ్యాంగులకు ఇచ్చే వివాహ ప్రోత్సాహము కళ్యాణమస్తు పథకంలో కూడా దివ్యాంగులకు విద్య అర్హతతో ముడి పెట్టడం మంచి పద్ధతి కాదు. కాబట్టి దివ్యాంగులకుమాత్రం విద్యార్హత సంబంధం లేకుండా పదో తరగతిని మినయించేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

3. 25 సం.రాలు పైబడిన పెళ్ళు కానీ దివ్యాంగులకు ప్రత్యేకమైన వారిగా ప్రభుత్వం గుర్తించి వారి కుటుంబాలతో సంబంధంలేకుండా అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి.

4. దివ్యాంగుల కుటుంబాలలో ప్రభుత్వ %డ% ప్రభుత్వ విభాగంలో కాంట్రాక్టు ఉద్యోగస్తులు ఉన్నారనీ సిక్స్ స్టెప్ వాలిడేషన్ పేరుతో ఆ కుటుంబంలో ఉన్న పూర్తి స్థాయి దివ్యాంగుల పించన్లు కొన్ని నెల క్రిందట తొలగించడం జరిగింది. కాబట్టి సిక్స్ స్టెప్ వాలిడేషన్ లో దివ్యాంగుల ప్రత్యేకంగా మినయించి తొలగించిన దివ్యాంగుల ఫించన్లు తిరిగి మళ్ళీ పునరుద్ధరణ చేయాలి.

5. దివ్యాంగులకు ఇచ్చే స్కూటీలు విషయంలో సదరం సర్టిఫికెట్లో వైకల్యాన్ని ఆధారం చేసుకుని 70% పైబడిన దివ్యాంగులందరికి విద్యార్హత సంబంధం లేకుండా మోటరైజేడ్ దివ్యాంగులు స్కూటీలు మంజూరు చేయాలి. విద్యార్హత పదవ తరగతిని ఈ పథకంలో మినహాయించాలని, అలాగే అనేక నిబంధనలు పెట్టి దివ్యాంగులు మోటార్ స్కూటీలు లిమిటెడ్ గా ఇచ్చి దివ్యాంగుల మధ్య విభేదాలు రాకుండా అన్లిమిటెడ్ గా నిరంతరము అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి మోటరైజేడ్ స్కూటీలు ఇచ్చే విధానంలో ప్రణాళిక బద్ధంగా నిర్ణయం తీసుకొనేటట్లు చర్యలు చేపట్టాలి.

6. దివ్యాంగుల పెన్షన్లు మన రాష్ట్రంలో ఏ సచివాలయం పరిధిలోనైనా పెన్షన్లు తీసుకోనే విధంగా పాత పద్ధతిలోనే పోర్టబుల్ ఆప్షన్ ఎనేబుల్ చేయాలి. దివ్యాంగులు ఏదో కారణం వలన పెన్షన్లు తీసుకోలేని పక్షంలో పాత పద్ధతి ప్రకారంగానే రెండు నెల పెన్షన్లు కలిపి చెల్లించే విధానంలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లా దివ్యాంగులు అందరూ కూడా పిడబ్ల్యుడి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీకి అండగా ఉండి ప్రతి నెల జరగబోయే మీటింగ్ కి హాజరుకావాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పిట్ట గంగులు,జిల్లా అధ్యక్షులు ఎస్ సురేష్ కుమారు, సెక్రెటరీ ఎస్.భాస్కర్ రావు, కోశాధికారి రమేష్, మహిళా అధ్యక్షురాలు రాధా, కమిటీ సభ్యులు అల్లం సురేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాంటేశ్వరి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

## వామపక్ష విద్యార్థి సంఘాల (ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ ,పి డి ఎస్ యు) డిమాండ్



కర్నూలు, ప్రజాపాలన ప్రతినిధి: విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ కర్నూలు నగరంలో కలెక్టరేట్ కార్యాలయానికి అతి దగ్గరలో ఉన్నటువంటి మాంటేశ్వరి స్కూల్లో అక్రమంగా విద్యార్థుల నుంచి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ ముందస్తు అడ్మిషన్ల పేరుతోటి అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఈ అడ్మిషన్లను అడ్డుకొని వామపక్ష విద్యార్థి సంఘాలైనటువంటి ఏఐఎస్ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. సోమన్న ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి .అబ్దుల్లా ,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బి. మహేంద్ర, లు మాట్లాడుతూ నగరంలోనే డీఈవో కార్యాలయానికి 10 అడుగుల దూరంలోనే ఉన్న మాంటేశ్వరి విద్యాసంస్థల పేరుతోటి విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ముందస్తు అడ్మిషన్ల పేరుతోటి అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల నుంచి వేలకవేలు ఫీజులు వాసూలు చేస్తున్న జిల్లా విద్యాశాకదికారులు తేలు కుట్టని విధంగా కూడా వ్యవహరించడం సిగ్గుచేటైన విషయమని ఇంత దగ్గరలో ఉన్న స్కూల్లో అక్రమంగా అడ్మిషన్ అడ్మిషన్లు ప్రారంభించి విద్యార్థులు పాఠశాలలో జాయిన్ కావాలన్నా ఎంట్రన్స్ ఎగ్జామ్స్ పేరుతోటి పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారని మరి ఇలాంటి పాఠశాలల పైన తక్షణ చర్యలు తీసుకోవాలని అడ్మిషన్ల పేరుతోటి విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తుంటే పట్టించుకోకపోతే సుధీర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ధన దాహాన్ని ఏ విధంగా కట్టడి చేస్తారని వారు జిల్లా విద్యాశాఖ అధికారులను నిలదీశారు ఇలా మాంటేశ్వరి స్కూలు ఒకటే కాకుండా అనేక స్కూల్లో కూడా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు అని అటువంటి స్కూల్లో గుర్తింపు లను కూడా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా డీఈవో గారు తక్షణమే స్పందించి మాంటేశ్వరి స్కూలు గుర్తింపుని రద్దు చేసి ఆ విధంగా ఏ పాఠశాలలో అక్రమ అడ్మిషన్లు చేసుకోకుండా కట్టడి చేయాలని దీంతోపాటు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న మాంటేశ్వరి తో పాటు అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎడిపై అదేనా ఇలా సెంట్రల్ సిలబస్ పేర్లతోటి ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్ష రూపాయలు లక్ష పదివేల రూపాయలు లక్ష ఇరవై వేల రూపాయలు అంటూ ప్రజల రక్తాన్ని జలగల్లా డబ్బు రూపంలో తాగేస్తున్న నేషనల్ స్కూల్స్ కార్పొరేట్ స్కూల్స్ కళాశాలలపై కూడా అధికారులు కొరడా విధించాలని విద్యని పూర్తిగా వ్యాపారం చేయడం దారుణమైన విషయమని దీని విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని వాటిపై కూడా తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ధర్నా నిర్వహిస్తున్న సమయం లో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ గారు విద్యార్థి సంఘం నాయకులతో మాట్లాడుతూ అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమని అలా నిర్వహిస్తే తక్షణ చర్యలు చేపడతామని రేపు లేదా మర్నాడు పాఠశాల మీద చర్యలు తీసుకుంటామని నిర్వహించిన టువంటి అన్ని అడ్మిషన్లను రద్దు చేస్తామని వారు విద్యార్థి సంఘాలకు నాయకులకు హామీ ఇచ్చారు. తదనంతరం విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు, అఖండ ,జిల్లా ఉపాధ్యక్షులు, రమణ ,నాయకులు సాయి ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు బి, వెంకటేష్ ,నగర కోశాధికారి అశోక్, నగర నాయకులు ,నవనీత్ ,నాగరాముడు వంశీ, పాపోడు ,ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ ,సాయి, ఉపాధ్యక్షులు నరసింహ, మల్లేష్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# వై నాట్ యు లీవ్ కోవూరు కాన్స్టెన్సీ... ప్రసన్న



కొనసాగరం, ప్రజాపాలన ప్రతినిధి: ఏం అభివృద్ధి సాధించారని మళ్లీ జగన్ సీఎం కావాలి... ప్రసన్న అంటూజనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపాడు సుధీర్ ఆధ్వర్యంలో కొడవలూరు గ్రామంలో డా.బి.ఆర్. అంబేద్కర్ బొమ్మ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతూ నియోజకవర్గ ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేయలేని మీరు ఇంకా ఎమ్మెల్యేగా కొనసాగరం అవసరమా...? ఇక నియోజకవర్గాన్ని వదిలి వేయండి ప్రసన్న...కోవూరు,బుచ్చి,రాజుపాళెం గ్రామాలకు సెంట్రల్ లైటింగ్ వేయిస్తామని కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించుకున్నారు, కానీ బుచ్చి మినహాయి మరి ఏ ప్రాంతంలో కూడా సెంట్రల్ లైటింగ్ వేయించలేక పోయారు. వేల ఎకరాలు గ్రామస్తులు దగ్గర నుంచి ప్రభుత్వం దగ్గర నుంచి సేకరించిన ఇఫ్కో కిసాన్ సెజ్ గడవు తీరిన తర్వాత కూడా పరిశ్రమలు స్థాపించకలేకపోతే, వెనక్కి తీసుకోబోక వాటిని ప్రైవేటు వ్యక్తుల ద్వారా అమ్మకాలు జరుగుతున్నా మిన్న కున్నారు. కోవూరు కలుజు పై బ్రిడ్జి నిర్మాణం ఎపుడు, పైడేరు కాలువ ఆక్రమణలగూరి అవుతున్నా పలు పంట కాలువలు పూడిక తీత కై వచ్చిన నిధులు ఏమయ్యాయి. వందలాది ఉద్యోగాలు కల్పించగలిగి నిరుపయోగంగా షుగర్ ఫ్యాక్టరీని వదిలేసారు. పల్లెలు కనెక్టివిటీ రోడ్లకు దారుణంగా తయారయ్యి ఉన్నాయి, బస్సు సౌకర్యం కూడా లేవు స్థానికులు ప్రశ్నిస్తే మొహం చాటేసే పరిస్థితి. ఇసుక గ్రావెల్ అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలు మీ అనుచరులు సంపాదిస్తున్నా వాటా తీసుకుని వేడుక చూస్తూ ఉన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇసుక గుంటలకు, గ్రావెల్ గ్రావెల్ గోతులకు శ్వేత పత్రం విడుదల చేసే ధైర్యం ఉందా విచారణ జరిపి దోషలను శిక్షించగలరా..? ఇన్ని సమస్యలు నియోజకవర్గంలో పెట్టుకొని మా నాయకుని ఎత్తిచూపి అర్హత మీకు ఉందంటారా. రాజధాని లేకుండా అప్పులు ఊబిలో రాష్ట్రాన్ని ముంచేసి ఏ వర్గ ప్రజలు కూడా శాంతంగా బతక లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఎందుకు సీఎం చేయాలి..? ఇక సీఎం అయ్యే అర్హత ఉందా లేదా పరిశించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇక ఆయన చేయలేని పనుల చిట్టా వివరిస్తే సమయం చాలదు. ప్రత్యర్థుల వ్యూహాలు అనేకం ఉంటాయి మైండ్ గేమ్ తో ఓటర్లను ప్రజలను డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని మీ పని చూసుకుంటే మంచిది. సభ్య సమాజం తల దించుకునేటట్లు బూతులు తిడుతూ ప్రెస్ మీట్ లు పెట్టిన నీ అనుచరులని సమర్థిస్తూ మాట్లాడే నీకు మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు,ఆయన భావాలు ఆయన పనితీరు గురించి మాట్లాడే అర్హతే లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,ఉపాధ్యక్షులు బద్దిపూడి సుదీర్ తో పాటు కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్,షాజహాన్,చిన్న రాజా, ప్రసన్న జనసైనికులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాజు సోలంకి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఎన్టీఆర్ జిల్లా జైన్ సమాజ అధ్యక్షులు ఆధ్వర్యంలో భారతి ఎక్స్ ఆర్ ఆర్ అప్పారావు రోడ్డులో మే నెల ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల. స్థానిక ప్రజలకు మంచి కార్యక్రమం సేవ చేయాలన్న సంకల్పంతో రాజు సోలంకి మరియు మరి కొంతమంది మిత్రులు చేతుల మీదుగా స్థానికులకు పెద్ద సంఖ్యలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది... మదనాల హేరాచంద్ గౌతం అనుకుష్ సురేష్ మహేంద్ర పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా బాలు తుమాటిని నియమించిన ఏఐసిసి



విజయవాడ :ప్రజాపాలన ప్రతినిధి: ఏఐసిసి పెద్దలకు,ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) రాజీవ్ రతన్ కి,ఏపీసీసీ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపిన బాలు తుమాటి. ఈ సందర్భంగా బాలు తుమాటి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను,పోరాటాలను సోషల్ మీడియా వేదికగా సమాజానికి చేరువచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందుకుగాను మరోసారి అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ శక్తి వంచన లేకుండా అహర్నిశలు పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యే విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తానని అన్నారు. అన్ని వేళలా నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో వుంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు.


## ప్రజాభాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ!

### జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో సి. హెచ్.ఓ చంద్రశేఖరరాజు పిలుపు



నల్లజర్ల:ప్రజాపాలన ప్రతినిధి: మన కోసం మన కుటుంబ ఆరోగ్యం కోసం ప్రజలందరి భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని పూర్తిగా నివారిద్దామని అందుకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛంద్ధంగా ముందుకు రావాలని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కలిదిండి వెంకట చంద్రశేఖర రాజు పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్లజర్ల జాషువా నగర్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న సి. హెచ్.ఓ చంద్రశేఖర రాజు పై విధంగా అన్నారు. నల్లజర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో, అన్ని ప్రాంతాల్లో డెంగ్యూ నివారణ అవగాహన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. దోమలద్వారా కలిగే వ్యాధులను నివారించేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మెలుకువలు గురించి వివరిస్తున్నామన్నారు. డెంగ్యూ వ్యాధి కి మందు లేదని నివారణ ఒక్కటే ముఖ్యమని, లార్వా దశలోనే వీటిని నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. డెంగ్యూ వ్యాధికి "ఏడిస్" దోమ కారణమని ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరిబొండాలు, బకెట్లు సీసాల్లో, పూల కుండీలలోనూ, ఎయిర్ కూలర్స్ లోనూ, గుడ్లుపెట్టి దాని ద్వారా ఈ వ్యాధికి కారణం అవుతుందని అన్నారు. గుడ్లు పెట్టే ప్రాంతాన్ని ముందుగా ప్రజలు గమనించి వాటన్నిటినీ కూడా అక్కడి నుంచి తొలగించాలని, ప్రజలందరూ ఆరోగ్య స్వీయ రక్షణ పాటించాలని కోరారు. గృహములోని ఫ్రిజ్ లను,కూలర్ లను కూడా శుభ్రం చేయుట ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల వైద్య ఉద్యోగులు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడో వార్డు అభివృద్ధే లక్ష్యంగా...



బుచ్చి టౌన్ : ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చి నగరం మూడో వార్డులో కౌన్సిలర్ డా. అందే. ప్రత్యూష పర్యటించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సహకారంతో వార్డులో నిర్మిస్తున్న డ్రైన్స్ సీసీ రోడ్లు పరిశీలించారు. మూడో వార్డు అభివృద్ధికి నావంతు కృషి చేస్తామన్నారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. వార్డులో కొన్నిచొట్ల ప్రజా సౌకర్యార్థం సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది అని అన్నారు. తమ వార్డు పై ప్రత్యేక దృష్టి ఉంచి అభివృద్ధి పదంలో ముందుకు సాగేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డులో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## సత్తెమ్మకు చెవిరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పణ, ఆలయం వద్ద పూర్ణకుంభ స్వాగతం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: పాకాల పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా నిర్వహించే జాతర మహోత్సవంకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో మంగళవారం ప్రారంభమైన జాతరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు చిన్న కుమారుడు హర్షిత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్ద చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు పూర్ణ కుంభ స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడు అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయం వద్ద ఊరేగింపుకు సిద్ధం చేసిన అమ్మవారి ప్రతిమకు చెవిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయం ముందు భక్తులకు అందించే చల్లను ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాకాల పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పాకాలలో సత్తెమ్మ జాతర మహోత్సవం, పట్టు వస్త్రాలు సమర్పించిన "పులివర్తి సుధారెడ్డి"



తిరుపతి జిల్లా, పాకాల, ప్రజాపాలన న్యూస్: పాకాలలో వెలసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి గారు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం అర్చకులు పులివర్తి సుధారెడ్డికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, దుష్టశక్తుల నుంచి పట్టణాన్ని రక్షించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి: ఒమ్మి బిందుమాధవీ రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలంలో పలు డిపార్ట్మెంట్ కు సంబంధించిన ప్రజా సమస్యలు తక్షణం పరిష్కరించాలని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ ఈరోజు కాకినాడ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీల సమావేశంలో సభ ద్వారా అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలలో ప్రధానంగా జగ్గంపేట సి హెచ్ సి లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన జనరేటర్ వినియోగంలో కి తీసుకురావాలని, నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సరే మిషన్ అందుబాటులోకి తీసుకురావాలని, స్కానింగ్ మిషన్ రిపేర్లో ఉందని నిధులు కేటాయించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. జగ్గంపేట ఊరు మధ్యలో నుండి వెళుతున్న వీరమ్మ చెరువుకు వెళ్ళే కాలువ పూడిక తీయాలని, ఆక్రమణలను తొలగించాలని, జగ్గంపేట సెంటర్లో రిటైనింగ్ వాల్ నిర్మించి జగ్గంపేట అంబేద్కర్ కాలనీ, పల్లపు వీధి, శెట్టిబాలిజ పేట, మారిశెట్టి వారి వీధి, కాకినాడ రోడ్డు తదితర ముంపు ప్రాంతాలను రక్షించాలని కోరారు. జగ్గంపేట మండలంలో రైతులు పొరపాటున ఇ క్రాప్ బుకింగ్ లో పంటను తప్పుగా నమోదు చేసుకున్నారని, వాస్తవంగా పండించిన పంట వేరుగా ఉందని, కాబట్టి ఇప్పుడు ఇ క్రాప్ బుకింగ్ లో పండించిన పంట మార్చుకునే ఏర్పాటు చేసి రైతులకు మేలు చేయాలని కోరారు. జగ్గంపేట జగనన్న కాలనీకి వెళ్ళే ప్రధాన రహదారి అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద చాలా అద్వాన్నంగా ఉందని, మెటీరియల్ కూడా వెళ్లడం లేదని ఆ రోడ్ వేయాలని కోరారు. కాలనీలో గ్రావెల్ రోడ్లు కూడా సరిచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్ద ద్వారా అందించే భోజనము మరింత నాణ్యంగా అందించాలని, పిల్లలు అందరూ స్కూల్ లోనే భోజనం చేసేలా చూడాలని కోరారు. జగ్గంపేట సి డి పి ఓ ఆఫీసు ఏర్పాటుకు టాయిలెట్స్ తదితర వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరారు. చైర్మన్, అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రవాణా వాహనాలపై త్రైమాసిక పన్నును ఉపసంహరించుకోవాలి : సిపిఎం

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం రవాణా వాహనాలపై విధించిన త్రైమాసిక పన్నును ఉపసంహరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. త్రైమాసిక పన్ను విధించిన ఫలితంగా రవాణా రంగం కుదేలవడంతోపాటు ధరలు పెరిగి ప్రజలపై అదనపు భారం పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా, సరుకు రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను విధిస్తూ తీసుకున్న నిర్ణయం రవాణా రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది తెలిపారు.

# ఇవేమీ మామిడి పళ్ళు బాబోయి..!

### చూడడానికి మామిడిపళ్ళు పచ్చగా ఉంటాయి, తినడానికి ఎబెట్టుగా ఉంటాయి...!
### కార్బయిడ్ ,రసాయనాలతో మామిడిపళ్ళు! హెల్త్ అధికారులు ఎక్కడ? తనిఖీలు లేవేమి?





మచిలీపట్నం మే 16 ప్రజాపాలన ప్రతినిధి: ఫలాల్లో రారాజు మామిడి పండు అని ఆర్యోక్తి. మామిడిపండు అంటే ఇష్టం లేని వాళ్ళు ఉండరనే చెప్పొచ్చు. ఈ సీజన్ లో రకరకాల మామిడి వళ్ళు నోరూరిస్తూ కనిపిస్తాయి. పిల్లల దగ్గర నుండి వృద్ధుల వరకు మామిడి పళ్ళు అంటే ఇష్టం ఉండని వారు ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. కృష్ణాజిల్లా నూజివీడు ప్రాంతం మామిడిపళ్ళకు ప్రసిద్ధి. ఇక్కడ నుండి వివిధ రాష్ట్రాలకు, వివిధ ప్రాంతాలకు, అంతర్జాతీయంగా కూడా మామిడి పండ్లు ఎగుమతి అవుతాయి. మామిడి పండ్లలో చిన్న రసాలు, పెద్ద రసాలు, తోతా పురి, ఇమామ్ పసందు, ఇలా రకరకాల పళ్ళు నోరూరిస్తాయి. కరోనా అనంతరం మామిడిపళ్ళ పరిస్థితి దీనావస్థగా తయారయ్యింది. రాను రాను మామిడి పండు తన సహజత్వాన్ని,ప్రాభవాన్ని కోల్పోయి నిస్తేజంగా మారింది. మామిడి పండ్ల సీజన్ లో హోల్ సేలు డీలర్లు నూజివీడు తదితర ప్రాంతాల నుండి వచ్చి మామిడికాయలు కొనుగోలు చేసి రసాయనాలతో కూడిన కార్బైడ్ లాంటి విషపూరితమైన స్ప్రేలు,పౌడర్లుజల్లి మామిడిపండ్ల బుట్టల్లో పెడుతున్నారు. దీనివల్ల మామిడి పళ్ళు రంగు,రుచి, మారి రెండు రోజుల్లోనే నిగనిగలాడుతూ పక్వానికి వచ్చిన పచ్చని పళ్లలాగా కనిపిస్తున్నాయి. వీటిని హోల్సేల్ డీలర్లు రిటైల్ మార్కెట్లో అమ్ముతున్నారు. వాస్తవంగా ఈ రసాయనాలతో కూడిన పండ్లు తినడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కడుపులో నొప్పి తో ప్రారంభమై క్రమేపీ పేగులు కూడా తినేస్తాయి. రిటైలర్ దగ్గర కొన్న మామిడి పళ్ళు రెండు రోజుల్లో కుళ్ళిపోతున్నాయి. కనీసం నాలుగు, ఐదు రోజులైనా నిల్వ ఉంటాయి కదా! అని ఆశించి కొనే కొనుగోలుదారులకు నిరాశే మిగులుతోంది. పక్వానికి వచ్చినట్టు కనిపించినా, పాడైపోయిన మామిడి పండ్లు శరీరం మీద పుండు వడినట్లు, బెజ్జాలు వడి కుళ్ళిపోతున్నాయి. రంగు బాగున్నట్టు కనిపించిన రుచి అద్వానంగా ఉంటుందని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. కొనుగోలుదారులకు మామిడి పళ్ళు చూడడానికి పచ్చగా కనిపిస్తున్నాయి. కానీ తినబోతే ఎబ్బెట్టుగా ఉంటున్నాయని అంటున్నారు. కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా తయారయింది. ఆరోగ్యశాఖ అధికారులు మీరెక్కడ? మచిలీ పట్నం లో పెద్ద ఎత్తున కార్బయిడ్ తో ,రసాయనాలతో కూడిన మామిడికాయలు కృతిమంగా పండించినా హెల్త్ అధికారులు పట్టించుకోక పోవడం, వారి బాధ్యత రాహిత్యం అని ప్రజానీకం వాపోతున్నారు. ఆరోగ్యశాఖ అధికారులు మీరెక్కడ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బాగా యేపుకి వచ్చిన మామిడికాయలను , సహజ సిద్ధంగా గడ్డి వేసి పండించడం అనాదిగా వస్తున్న ఆచారం . ఇటీవల కాలంలో ముఖ్యంగా మచిలీపట్నంలో మామిడి పండ్లను సహజ సిద్ధంగా కాక ,కార్బైడ్ వేసి కృత్రిమంగా పండిస్తున్నప్పటికి పట్టించుకునే నాథుడే కరువైపోయారు. ఈ పండ్లు తినడం వల్ల మానవ ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తింటున్నప్పటికి హెల్త్ అధికారులకు ఈ విషయం పట్టదా? జిల్లా వైద్య అధికారులు, హెల్త్ అధికారులు , తక్షణమే ప్రజారోగ్యం పట్ల దృష్టి పెట్టి వారి ఆరోగ్యం కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది . తనిఖీ అధికారులు నిద్రపోతున్నారా ?అని ప్రశ్నించారు. మచిలీపట్నం లో పెద్దయెత్తున కార్బైడ్ తో మామిడి పళ్ళు పండించి ప్రజల ప్రాణాలు తో చెలగాటం ఆడుతున్నారు అని విమర్శించారు. ఇలా కృత్రిమంగా పండించి అమ్మకం చేసే అమ్మకం దారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా వాంఛ . ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండి ఏవి అసలు వళ్ళు ?ఏవి నకిలీ వళ్ళు ?గమనించి జాగ్రత్తగా కొనుగోలు చేయాలని సూచించారు. కంటికి పచ్చగా కనిపించే ప్రతిపండు, మామిడిపండు కాదని, ఎన్నో రసాయనాలతో మిళితమై ప్రజారోగ్యంతో చెలగాటమాడు తున్న మోసపూరిత వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలని అలా శిక్షలు జరిమానాలు వేస్తే కానీ ఇలాంటి అక్రమ చర్యలను కట్టడి చేయలేమని మేధావుల వాదన . అయితే మచిలీపట్నం నగరంలో కల్తీ నిరోధక అధికారులు ఎప్పుడూ ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవని అనిపిస్తోంది.

ప్రజారోగ్యంపై చెలగాటమాడుతూ, నిర్లక్ష్య వైఖరితో అవినీతికి పాల్పడుతున్న వ్యాపారులపై, చర్యలు తీసుకుంటే తప్ప మార్పు రాదు. అలాంటి మార్పు వచ్చిన రోజే, నగర ప్రజల ఆరోగ్యం భవ్యంగా దివ్యంగా ఉంటుంది. మరి ఆ దిశగా ఆరోగ్యశాఖ అధికారులు కృషిచేసి ప్రజారోగ్యానికి రక్షణ కవచంగా నిలుస్తారని ఆశిద్దాం..!

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధిని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి ఆర్.డి.ఓ బి.ఎల్.యన్.రాజకుమారి చెప్పారు. ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆర్.డి.ఓ కార్యాలయము సత్తెనపల్లి నందు పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ పై ఉప జిల్లా సాయి సత్తెనపల్లి మల్టీ మెంబర్ appropriate అథారిటీ మరియు ఉప జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశము ఆర్.డి.ఓ బి.ఎల్. ఎన్.రాజకుమారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఈమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని మరియు డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే 102 మరియు 104 నంబర్లకు ఫోను చేసి తెలియజేయవచ్చునని వెల్లడించారు. ఈ సమావేశమునకు జిల్లా ఇంమ్యునైజేషన్ అధికారి డా.బి.గీతాంజలి, డివిజన్ ప్రోగ్రామ్ అధికారి డా.నాగ పద్మజ, కమిటీ సభ్యులు డా. సుష్మ ,డా. ప్రేమ, డా. అనూష జిల్లా డిప్యూటీ డెమో సాంబశివరావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఖాజావలి, హెచ్.ఈ.ఓ. పి.వెంకట రావు, యన్.జి.ఓ సంస్థల నుండి కంబాల వెంకటేశ్వర రావు,పుట్టి సాంబశివరావు, బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మీటింగ్ లో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, మే 16 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం మండలం రాయలం గ్రామంలో 41 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటర్నల్ సిసి రోడ్లను ఎమ్మెల్యే గ్రంధి శీనివాస్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో 41 లక్షల రూపాయలతో మానుకొండ సూరయ్య ఇంటి వద్ద నుండి ఉన్నమట్ల పాండు ఇంటి వరకు, జల్లి రామచక్రం ఇంటి నుండి చాబత్తుల శామ్యూల్ ఇంటి వరకు, డి గోపాల్ రావు ఇంటి నుండి కొక్కిరిగడ్డ సంజీవరావు ఇంటి వరకు ఇంటర్నల్ సిసి రోడ్లను ఇక్కడి ప్రజల కోరిక మేరకు నిర్మించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను సిసి రోడ్ల నిర్మాణానికి, డ్రైనేజీల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నామని అన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల కోరిక మేరకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ముందుగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గ్రామంలోని ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చినమిల్లి శ్రీనివాస్, చినమిల్లి నాగన్న, చినమిల్లి వెంకటరాయుడు, చెల్లబోయిన బుజ్జి, కండిబోయిన గిరి , కండిబోయిన వాసు, పస్తుల రాంబాబు, ప్రదీప్, క్రిస్టఫర్, చినమిల్లి తాతాజీ, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నవరత్నాలలో నవోదయం ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు 16 ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని నరసింహారావు పాలెం గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారంశాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గ డపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ను వివరిస్తూ – ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ల సమగ్రాభివృద్ధి సూచికలకు అనుగుణంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చేస్తు న్నారని, సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపేలా, పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచేలా సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల అ భివృద్ధే రాష్ట్రాభివృద్ధి గా భావించి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, రై తు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ఏర్పా టుచేసి సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఇళ్ల ముం గిటికే వాలంటీర్లు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు, పథ కాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, బొమ్మిశెట్టి భాస్కరరావు, పచ్చాల కోటేశ్వరరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీన ర్ ఆవుల రమేష్ బాబు, ఎంపిటిసి శీలం రమణారెడ్డి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు

## కార్యకర్తల రుణం తీర్చలేనిది

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 16. (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా నిర్వహించిన యువగళం - ప్రజాగళం పాదయాత్రకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. డా.చదలవాడ మంగళవారం సోషల్ మీడియా వేదికగా పార్టీ పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసే కార్యకర్తల రుణం తీర్చలేనిదన్నారు. లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం,ఇక్కుర్తి గ్రామల ప్రజలు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రని బుజస్కందాల మీద మోశారని అభినందించారు. పాదయాత్రకు సంఘీభావంగా తరలివచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరున పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వీరవల్లిపాలెం అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు



అయినవిల్లి మే 16 ప్రజాపాలన ప్రతినిధి :వీరవల్లిపాలెం గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో అయినవిల్లి మండలం జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావుమంగళవారం పాల్గొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామం నడిమిలంక పేట లో 132వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా స్థానిక జెడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంలో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంలో జడ్పిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలను అనుసరించి, ఈ తరం యువత. బాల, బాలికలు విద్యారంగంలో రాణించాలని చదువుకునే పిల్లలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాగాం గ్రామ సర్పంచ్ కాశీ వి వి సత్యనారాయణ,ఎంపీటీసీ రావూరి బుజ్జి, కొరపు రవి, వందే శ్రీను, గొర్రె వెంకట్రావు, తాడి అబ్బులు, కొరపు మోసే తదితరులు పాల్గొన్నారు.

# హారర్ దర్శకుడు.. చిరు కాంబో?



మెగాస్టార్ చిరంజీవి ఈ మధ్యకాలంలో ఎక్కువగా యువ దర్శకులతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ కథలు లేదంటే కంప్లీట్ గా కొత్తదనంతో తన ఇమేజ్ ని సెట్ అయ్యే స్టోరీస్ తో మూవీస్ చేసే ప్రయత్నం లో ఉన్నారు. అందులో భాగంగా ఇప్పటికే కళ్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వంలో బ్రో డాడీ మూవీ రీమేక్ చేసే పనిలో ఉన్నారు. అలాగే బింబిసార డైరెక్టర్ వశిష్ట మల్లిడి దర్శకత్వంలో సోషియో ఫాంటసీ కథకి ఒకే చెప్పారని తెలుస్తోంది. భోళా శంకర్ తర్వాత ఈ సినిమాలకి అప్డేట్ అఫీషియల్ గా బయటకి వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మెగాస్టార్ జాబితాలో మరో డైరెక్టర్ పేరు కూడా వినిపిస్తోంది. సాయి ధరమ్ తేజ్ కి కెరియర్ లో బిగ్గెస్ట్ హిట్ విరూపాక్ష మూవీతో వచ్చింది. ఈ చిత్రంతో కార్తీక్ దండు దర్శకుడిగా పరిచయం అయ్యాడు. అయితే కమర్షియల్ హంగులు లేకుండా విరూపాక్ష సినిమాని తాను చెప్పాలనుకున్న రీతిలో కార్తీక్ చెప్పుకుంటూ వెళ్ళాడు. ప్రేక్షకులకి ఈ హర్రర్ థ్రిల్లర్ భాగా కనెక్ట్ అయ్యింది. దీంతో మూవీపై ఏకంగా 44 కోట్లకిపైగా లాభం వచ్చింది. ఇక విరూపాక్ష నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మరో సినిమా కార్తీక్ దండుతో చేయడానికి అడ్వాన్స్ కూడా ఇచ్చాడంట. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కార్తీక్ దండుని పిలిచి విరూపాక్ష హిట్ పై ప్రశంసలు కురిపించడంతో పాటు మంచి స్టోరీ లైన్ ఉంటే రెడీ చేయాలని సూచించారంట. ఈ నేపథ్యంలో మెగాస్టార్ ఇమేజ్ కి సరిపోయే స్టోరీలైన్ రెడీ చేసుకునే పనిలో కార్తీక్ పడ్డట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ఈ కాంబినేషన్ చర్చల వరకు కూడా వెళ్లలేదని తెలుస్తోంది. ఇక వేళ కార్తీక్ దండు మంచి కథతో మెగాస్టార్ ని ఒప్పిస్తే మాత్రం ఏకంగా బూరెల బుట్టలో పడ్డట్లే. తన స్టైల్ కథ మేకింగ్ తో ఒప్పించి సినిమా చేస్తే మాత్రం మెగాస్టార్ కమర్షియల్ ఇమేజ్ చట్రం నుంచి కూడా బయటకొచ్చే ఛాన్స్ ఉంటుందనే మాట టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తోంది.

## 'బాలయ్య'తో స్పెషల్ సాంగ్ ?



సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉంది. ఇప్పుడు ఈ సాంగ్ కోసం ఓ స్టార్ హీరోయిన్ని ఒప్పించాలని ప్లాన్ చేస్తున్నారు. మరి అనిల్ రావిపూడి ఏ హీరోయిన్ని అప్రోచ్ అవుతాడో.. ఎవరితో బాలయ్యకి జోడిగా స్టెప్ లు వేయిస్తాడో చూడాలి. ఇక వచ్చే షెడ్యూల్ లో బాలయ్య – శ్రీలీల కాంబినేషన్ లో వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్స్ ను షూట్ చేయనున్నారు. మొత్తమ్మీద సినిమాలో శ్రీలీల – బాలయ్య కాంబినేషన్ లో వచ్చే ఎమోషనల్ ట్రాక్ చాలా బాగుంటుందట. ఇక బాలయ్యకి విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ను తీసుకున్నారు. ఏది ఏమైనా తనదైన మార్క్ టైమింగ్ తో, తన మార్క్ డైలాగ్ లతో వరుస విజయాలను అందుకుంటున్నాడు అనిల్ రావిపూడి. అందుకే, అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.

## 'సింహాద్రి' రీ రిలీజ్ ఈవెంట్ గెస్ట్ గా మాస్ కా దాస్ ?





టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవల ఆర్ఆర్ఆర్ మూవీతో కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ సొంతం చేసుకుని మరింత క్రేజ్ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఇక తాజాగా కొరటాల శివతో ఆయన చేస్తున్న %చీ=% 30 మూవీ పై ఆయన ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్ లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఎన్టీఆర్ కి జోడీగా జాన్వికపూర్ నటిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. విషయం ఏమిటంటే, ఇటీవల కొన్నాళ్లుగా టాలీవుడ్ లో పలు పాత సక్సెస్ఫుల్ సినిమాలని రీ రిలీజ్ చేయడం చూస్తున్నాం. తాజాగా ఎన్టీఆర్ ఒకప్పటి అతి పెద్ద సక్సెస్ఫుల్ మూవీ సింహాద్రిని ఆయన పుట్టినరోజైన మే 20న గ్రాండ్ గా పలు థియేటర్స్ లో రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్న సంగతి తెల్సిందే. ఇక ఈ మూవీ యొక్క రీ రీలీజ్ ఈవెంట్ ని మే 17న హైదరాబాద్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో జరుపనుండగా ఈ ఈవెంట్ కి గెస్ట్ గా యువ నటుడు మాస్ కా దాస్ విశ్వక్సేన్ రానున్నట్లు లేటెస్ట్ టాలీవుడ్ బజ్. ఈ ఈవెంట్ ని గ్రాండ్ గా జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం అవుతున్నాయి. అయితే దీని పై అధికారికంగా న్యూస్ రావాల్సి ఉంది.

# తమ్ముడికైనా హిట్ పడేనా..?



నిర్మాత బెల్లంకొండ సురేష్ ఇద్దరు కొడుకులు హీరోలుగా ఎంట్రీ ఇచ్చారు. పెద్దబ్బాయి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా పరిచయం అయ్యి చాలా సంవత్సరాలు అయ్యింది.. ఇప్పటికే చాలా సినిమాలు చేశాడు. కానీ ఒక్కటంటే ఒక్కటి కూడా కమర్షియల్ గా భారీ విజయాన్ని నమోదు చేయలేక పోయింది. తెలుగు లోనే నెగ్గుకు రాలేక పోతున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కి అనూహ్యంగా రాజమౌళి.. ప్రభాస్ ల ఛత్రపతి రీమేక్ లో నటించే అవకాశం దక్కింది. ఆ అరుదైన అవకాశం పట్ల బెల్లంకొండ ఆనందం వ్యక్తం చేశాడు. తెలుగు లో దక్కని కమర్షియల్ విజయం హిందీలో అయినా దక్కుతుందని బెల్లకొండ బ్రదర్ ఆశించాడు. కానీ అక్కడ కూడా నిరాశే మిగిలింది. ఇక బెల్లంకొండ వారి మరో అబ్బాయి బెల్లంకొండ గణేష్ 'స్వాతిముత్యం' సినిమా తో హీరోగా పరిచయం అయిన విషయం తెల్సిందే. మొదటి సినిమాతో కమర్షియల్ సక్సెస్ దక్కించుకోలేక పోయిన బెల్లంకొండ గణేష్ ఇప్పుడు నేను స్టూడెంట్ సార్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఆ మధ్య పోస్టర్ విడుదల చేయడంతో పాటు టీజర్ ఇంకా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. పబ్లిసిటీ స్టఫ్ బాగానే వచ్చినా ఇప్పటి వరకు సినిమాకు రావాల్సిన బజ్ క్రియేట్ అవ్వలేదు. రెండు వారాల సమయం కూడా లేదు.. ఇలాంటి సమయంలో సినిమాకు బజ్ క్రియేట్ చేయడంలో యూనిట్ సభ్యులు విఫలం అయ్యారు. ఈ మధ్య కాలంలో సినిమా ల ప్రమోషన్ విషయంలో చాలా జాగ్రత్తలు తప్పనిసరి. కనుక నేను స్టూడెంట్ సార్ యూనిట్ సభ్యులు కనీసం ఈ రెండు వారాలు అయినా అగ్రెసివ్ గా ప్రమోషన్ చేసి ప్రేక్షకుల దృష్టిలో పడతారేమో చూడాలి. అన్న ఛత్రపతితో ఎలాగూ నిరాశ పర్చాడు.. కనీసం స్టూడెంట్ అయిన తమ్ముడు అయినా సక్సెస్ దక్కించుకునేనా చూడాలి.

# కస్టడీ దెబ్బకొట్టినా అగ్ర హీరోతో ఛాన్స్?



సౌత్లోని ఫిల్మ్ ఇండస్ట్రీల్లో చాలా మందే టాలెంట్ ఉన్న దర్శకులు ఉన్నారు. కానీ అందులో పాన్ ఇండియా స్థాయిలో స్టామినాను చూపించగలిగిన వాళ్లు మాత్రం అతి తక్కువ మందే ఉన్నారు. అలాంటి వారిలో తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన వెంకట్ ప్రభు ఒకరు. కోలీవుడ్లో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను చేసిన ఆయన.. సక్సెస్ఫుల్ డైరెక్టర్గా పేరు సంపాదించుకున్నారు. థ్రిల్లర్ స్టోరీలు ఒరిజినల్ కంటెంట్కు కేరాఫ్ అడ్రెస్గా నిలుస్తూ సౌతిండియా మొత్తంలోనే మంచి పేరు తెచ్చుకున్న వెంకట్ ప్రభు.. ఇటీవలే యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య హీరోగా 'కస్టడీ' అనే సినిమాను తెరకెక్కించారు. తెలుగు తమిళంలో రూపొందిన ఈ మూవీకి ఆశించిన స్థాయిలో స్పందన రావట్లేదు. దీంతో ఈ చిత్రం డిజాస్టర్ దిశగా ప్రయాణం సాగిస్తోంది. 'కస్టడీ' ఫలితంతో నాగ చైతన్య ఢీలా పడిపోగా.. దర్శకుడు వెంకట్ ప్రభు మాత్రం తన ఫ్యూచర్ ప్రాజెక్టు గురించి ప్లాన్ చేసుకుంటోన్నాడు. ఇందులో భాగంగానే తనకు ఎంతో నచ్చిన స్టార్ హీరోలు థలా అజిత్ కుమార్ ఇళయదళపతి విజయ్ల కోసం రెండు వేరే వేరు కథలను కూడా రెడీ చేసుకున్నాడు. ఇప్పుడు వాళ్లతో సినిమా కోసం ఆయన ప్రయత్నాలు చేస్తోన్నాడు. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం.. సెన్సేషనల్ డైరెక్టర్ వెంకట్ ప్రభు.. తాజాగా ఇళయదళపతి విజయ్తో కథా పరమైన చర్చలు జరిపినట్లు తెలిసింది. ఇందులో ఈ దర్శకుడు చెప్పిన యాక్షన్ థ్రిల్లర్ స్క్రిప్టు సదరు స్టార్ హీరోకు బాగా నచ్చిందట. దీంతో వెంటనే వెంకట్ ప్రభుతో సినిమా చేసేందుకు విజయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని సమాచారం.

దీనికి సంబంధించిన ప్రకటన అతి త్వరలోనే రానుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఇప్పుడు ఇళయదళపతి విజయ్.. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'లియో' అనే సినిమాను చేస్తోన్నాడు. ఈ మూవీ షూటింగ్ చివరి దశలో ఉంది. ఇది పూర్తైన వెంటనే ఈ స్టార్ హీరో వెంకట్ ప్రభుతో సినిమాను మొదలు పెట్టే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. మొత్తానికి ఈ కాంబోలో మూవీ వస్తే అది ఏ రేంజ్లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

# మహేష్ సినిమాపై క్రేజీ అప్ డేట్



సూపర్ స్టార్ మహేష్ బాబు – త్రివిక్రమ్ కలయికలో రాబోతున్న క్రేజీ సినిమా గురించి ఇప్పుడు మరో అప్ డేట్ వినిపిస్తోంది. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ జూన్ మొదటి వారంలో ప్రారంభం కానుందని తాజా సమాచారం. జనవరి 13, 2024న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం తెరపైకి రానుంది. కాబట్టి అప్పటిలోగా షూటింగ్ పూర్తి చేయాలంటే.. సాధ్యమైనంత త్వరగా షూట్ స్టార్ట్ చేయాలి. ఈ క్రమంలోనే జూన్ మొదటి వారం నుంచి లాంగ్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి పదకొండు సంవత్సరాల తర్వాత మహేష్ – త్రివిక్రమ్ కలయికలో సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటిస్తోంది. అలాగే ఈ సినిమాలో శ్రీలీల కూడా మరో కథానాయికగా నటిస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com